# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 184 | ఆదివారం 29-6-2025 | పేజీలు : 12 | వెల-3


## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..

### శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా

శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ

భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని

అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా



భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారు.

## మహా న్యూస్ ఆఫీసుపై దాడి..

### సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ స్పందన




హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై దాడి

ఘటనను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

ఇది ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణన

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి సంఘీభావం ప్రకటన

## పూరీ జగన్నాథుడి రథయాత్రలో 600 మందికి అస్వస్థత..

ఎండ దెబ్బకు అస్వస్థతకు గురైన వందలాది భక్తులు

వాంతులు, కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసుపత్రులకు తరలింపు

ప్రస్తుతం 70 మందికి చికిత్స, 9 మంది పరిస్థితి విషమం

ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేసిన అధికారులు



ఒడిశాలోని పూరీ క్షేత్రంలో శుక్రవారం జరిగిన వార్షిక రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. అధిక వేడి, విపరీతమైన రద్దీ కారణంగా 600 మందికి పైగా భక్తులు అస్వస్థతకు గురయ్యారు. అయితే, ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూరీ చీఫ్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ శతపతి వివరాలు వెల్లడించారు. యాత్రకు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తీవ్రమైన ఎండ, ఉక్కపోత,



# 'మహిళలకు ఉచిత బస్సు' పథకంపై కసరత్తు

ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు

ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే పథకం అమలు


ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే

అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,చీఫ్ బ్యూరో జూన్ 28 :నంది పత్రిక**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి :** రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని



## పీవీకి నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా నివాళులు

ఘనంగా స్మరించుకున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

దేశ గతిని మార్చిన ఆర్థిక సంస్కరణల రూపకర్త అని చంద్రబాబు ప్రశంస



# పట్టాలు ఇచ్చేది ఎప్పుడో?

- జిల్లాలో 11వేల పై చిలుకు దరఖాస్తులు
- తమకూ ఇవ్వాలని దరఖాస్తుదారుల డిమాండ్
- గత ప్రభుత్వ హయాంలో కొందరకే పట్టాలు జారీ
- గిరిజనేతరులకూ అవకాశం లభించేనా?

పోడు రైతులకు పట్టాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వం హయాంలో కొంతమందికి పోడు పట్టాలిచ్చినప్పటికీ అది సంపూర్ణం కాకపోవడంతో అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దశాబ్దాల తరబడి హక్కు పత్రాల కోసం ఆదివాసీలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. అటవీ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి హక్కు పత్రాలు అందజేయడం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశపడ్డ రైతులకు ఆశనిపాతమే మిగిలింది. అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు పంచాయతీ, రెవెన్యూ, అటవీ, ఐటీడీఏ అధికారుల సమన్వయంతో పోడు భూముల పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలను గత ప్రభుత్వ హయాంలో రూపొందించారు. ఈ విషయమై గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు సైతం చేపట్టారు.

## తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

తెలుగు రాష్ట్రాల ఎన్నికలకు రంగం

# 'మహిళలకు ఉచిత బస్సు' పథకంపై కసరత్తు

ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్ధత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం :** 'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,045 బస్సులు అవసరం :** కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు. ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా : రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు :** ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే :** మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

# పట్టాలు ఇచ్చేది ఎప్పుడో?

గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అనతరం అర్హులను గుర్తించి హక్కులు కల్పించనున్నట్లు రెండు సంవత్సరాల క్రితం అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఇప్పటి వరకు పోడు పట్టాల అంశం మళ్లీ ప్రస్తావనకు రాలేదు.

**– ఆర్వోఎఫ్ఆర్ చట్టం ప్రాతిపదికన...** అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్వోఎఫ్ఆర్) ప్రాతిపదికన అర్హులైన వారికి పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని నిర్ణయించారు. 29 డిసెంబరు 2006 నుంచి ఆర్వోఎఫ్ఆర్ చట్టం అమల్లోకి రాగా 1930 నుంచి సాగు చేస్తున్న గిరిజనేతరులు, 2005కు ముందు నుంచి సాగులో ఉన్న గిరిజనులకు మాత్రమే హక్కు పత్రాలు పొందే వెసులుబాటు ఉంది. పోడు సమస్యను పరిష్కరించి 2005 నాటికి సాగులో ఉన్నవారిని గుర్తించేందుకు శాస్త్రీయ పద్ధతిలో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలోని 14 మండలాల్లోని 93 గ్రామాల్లో మొత్తం 33,418.19 ఎకరాల పోడు భూములు ఉన్నాయి. వీటిలో గిరిజనులకు చెందినవి 13,587.37 ఎకరాలు కాగా మిగతా 19,830.22 ఎకరాల్లో గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. పోడు పట్టాల కోసం 2022 నవంబరు 8న ధరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా అదే నెల 20న ముగిసింది. గడువు ముగిసే సమయానికి జిల్లావ్యాప్తంగా మొత్తం 11,877 దరఖాస్తులు రాగా, దరఖాస్తు దారుల్లో 4,460 మంది గిరిజనులు, 7,427 మంది గిరిజనేతరులు ఉన్నారు.

**– తొలిదఫా 1,847 మంది ఎంపిక...** పోడు పట్టాలు జారీ చేసేందుకు తొలి దఫాలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,847 మందిని అర్హులుగా గుర్తించారు. మొత్తం 11,877 మంది పోడు పట్టాలకు దరఖాస్తు చేసుకోగా, అర్హులైన ఆదివాసీ రైతులను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. తొలి దఫాలో ఆయా మండలాలకు చెందిన.. లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు మొత్తం 3,821.64 ఎకరాల భూమిని కూడా గుర్తించగా 2023 జూన్ 30న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పోడు పట్టాలు ఇచ్చేందుకు దరఖాస్తుదారుల్లో అతి తక్కువ మందిని ఎంపిక చేయడంతో ఆందోళనలు మొదలయ్యాయి. తొలి దఫాలో చెన్నూరు నియోజక వర్గంలో 602, బెల్లంపల్లి నియోజకవర్గంలో 904 పైచిలుకు మంది, మంచిర్యాల నియోజకవర్గంలో ఐదుగురు, ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలంలో 311 మంది, సిర్పూర్ నియోజకవర్గంలో (జిల్లాలోని కన్నెపెల్లి, భీమిని మండలాల పరిధిలో కొన్ని గ్రామపంచాయతీలు) 25 మందిని అర్హులుగా గుర్తించి హక్కు పత్రాలు జారీ చేశారు. మిగతా అర్హులకు రెండో దఫాలో అందజేస్తామని ప్రకటించినా...అది కార్యరూపం దాల్చలేదు.

**– గిరిజనేతరులకు మోక్షం లభించేనా...?** అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనేతర కుటుంబాలకు గరిష్ఠంగా పదెకరాలకు పట్టాలు ఇవ్వనున్నట్లు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందుకోసం విదివిధానాలు కూడా రూపొందించింది. గిరిజనేతరులు మూడు తరాలు (కనీసం 75 ఏళ్లు) సాగులో ఉంటేనే అటవీ హక్కు పత్రాలు జారీ చేస్తామని ప్రకటించింది. సదరు కుటుంబాలు 2005కు ముందు ఎన్ని ఎకరాలు సాగులో ఉన్నా..

.వారు ఇక మీదట పది ఎకరాలు మాత్రమే వినియోగించుకోవాలనే నిబంధన విధించింది. అంతకంటే ఎక్కువ సంఖ్యలో ఉన్న వారి వద్ద మిగిలిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కూడా నిర్ణయించింది. అయితే అధికారులు ప్రకటించిన అర్హుల జాబితాలో గిరిజనేతరులు లేకపోవడంతో అసలు తమకు పట్టాలు వస్తాయో...లేదోనన్న సందేహంలో ఉండిపోయారు. పోడు పట్టాలకు జిల్లావ్యాప్తంగా 7,427 మంది గిరిజనేతరులు దరఖాస్తు చేసుకున్నారు. పట్టాలు ఇచ్చేందుకు సర్వేలు కూడా జరిపిన ప్రభుత్వం ఆర్వోఎఫ్ఆర్ చట్టం కింద తమను పరిగణలోకి తీసుకోకపోవడంతో వారంతా నిరాశా నిస్పృహల్లో మునిగిపోయారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన పోడు రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ విషయమై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సైతం పలుమార్లు ప్రకటన చేశారు. అయితే ఏడాదిన్నర గడిచినా పోడు రైతులకు పట్టాల జారీకి మోక్షం కలగడం లేదు.

# పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?

నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఇప్పటికే రెండుసార్లు ప్రారంభించారని.. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని, ఇలా ఇంకెన్నిసార్లు ప్రారంభిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే దానికి చట్టబద్ధత కల్పించాల శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు ఇదివరకే ప్రారంభోత్సవాలు చేసిన సంగతి ఎంపీ అర్వింద్ కేంద్ర హెూం మంత్రికి చెప్పలేదేమోనని ఎద్దేవా చేశారు. అమిత్ షా పసుపు పంటకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, యాకుత్‌పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు శనివారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. కాగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనకు కవిత నివాళులు అర్పించారు. కాగా, తెలంగాణ జాగృతితో సీపీఐ సాంస్కృతిక విభాగం యువ కళావాహిని కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కేరళకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సందోష్‌కుమార్ తెలిపారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెతో సందోష్ భేటీ అయ్యారు.



# 'దోస్త్' మూడోవిడతలో 85,680 మందికి ప్రవేశాలు

ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ కౌన్సెలింగ్ మూడోవిడత ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి శనివారం ప్రకటించింది. మొత్తం 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. 85,680 మందికి సీట్లు కేటాయించినట్లు దోస్త్ కన్వీనర్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. కామర్స్ కోర్సులో అత్యధికంగా 35,402 మంది, ఫిజికల్ సైన్స్‌లో 20,890, లైఫ్ సైన్స్‌లో 16,099, ఆర్ట్సులో 13,128, ఇతర కోర్సుల్లో 161 మంది ప్రవేశాలు పొందినట్టు పేర్కొన్నారు. ప్రవేశాలు పొందినవారు ఈనెల 30లోపు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, జూలై1లోపు కళాశాలల్లో చేరాలని కన్వీనర్ సూచించారు.




# ఇద్దరు పిల్లలతో కోర్టు భవనంపై నుంచి దూకి..

మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనం వద్ద విషాద ఘటన జరిగింది. పేషీకి హాజరైన భార్యాభర్తలు క్షణికావేశంలో తమ ఇద్దరు పిల్లలతో కలిసి కోర్టు భవనంపై నుంచి కిందకు దూకారు. ఈ ఘటనలో భార్య అక్కడికక్కడే మృతిచెందగా భర్త, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన నవీన్‌గౌడ్, రమ్య (28) భార్యాభర్తలు. వీరికి యశ్విక(5), రుత్విక(2) కూతుళ్లు. ఆరు నెలల కిత్రం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. పిల్లలు నల్లగా ఉన్నారంటూ భార్యతో నవీన్ గొడవపడేవాడని తెలిసింది. భర్త వే?ధింపులు తాళలేక రమ్య తన పుట్టిల్లు అయిన రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌కు వెళ్లింది. కొన్నాళ్లకు.. భార్యను పంపడం లేదంటూ నవీన్ లక్ష్మాపూర్‌కు వెళ్లి.. అత్తగారి ఇంటిపై సుత్లి బాంబులు వేశాడు. ఈ ఘటనతో అతడిపై రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. రెండు నెలలు జైల్లో ఉన్నాడు. ఈ కేసు విషయంలో శనివారం కోర్టు విచారణకు దంపతులు హాజరయ్యారు. అక్కడ ఇద్దరి నడుమ మళ్లీ గొడవ తలెత్తింది. కొద్దిసేపటికి రమ్య, నవీన్ పిల్లలను వెంటబెట్టుకొని కోర్టు భవనంపైకి వెళ్లి అక్కడ నుంచి కిందకు దూకారు. ఈ ఘటనలో తీవ్రగాయాలతో రమ్య మృతిచెందింది. భర్త నవీన్‌గౌడ్ కాళ్లు, నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. పిల్లలిద్దరి చేతులకు దెబ్బలు తగిలాయి. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఘటన స్థలానికి చేరుకొని రమ్య మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో చిన్నారులను నిలోఫర్‌కు, నవీన్‌ను గాంధీకి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదైంది.




# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'.. శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది" అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది" అని తన అనుభూతిని పంచుకున్నారు. అమెరికాకు చెందిన యాక్సియం–4 మిషన్‌లో భాగంగా భారత వాయుసేనకు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ–విస్నీవ్‌స్కీ, హంగేరీకి చెందిన టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

# మహా న్యూస్ ఆఫీసుపై దాడి.. సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ స్పందన

హైదరాబాద్‌లోని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ 'మహా న్యూస్' ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి తమ మద్దతు ప్రకటించారు. హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంలోకి దుండగులు ప్రవేశించి విధ్వంసం సృష్టించడం అత్యంత దారుణమైన చర్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి హింసాత్మక ఘటనలకు ఏమాత్రం ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, దాడుల ద్వారా మీడియా గొంతును అణచివేయాలని చూడటాన్ని సమాజం ఎప్పటికీ అంగీకరించదని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మహా న్యూస్ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి సంఘీభావం ప్రకటిస్తున్నామని తెలిపారు. మరోవైపు, మంత్రి నారా లోకేశ్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజల వాణిని వినిపించే మీడియా సంస్థలపై దాడులు చేయడాన్ని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణించాలని అన్నారు. ప్రసారమయ్యే కథనాల పట్ల ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేయడానికి లేదా వివరణ కోరడానికి చట్టబద్ధమైన మార్గాలున్నాయని గుర్తుచేశారు. వాటిని విడిచిపెట్టి భౌతిక దాడులకు పాల్పడటం క్షమించరాని నేరమని వ్యాఖ్యానించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మహా న్యూస్ యాజమాన్యానికి లోకేశ్ తన సంఘీభావాన్ని తెలిపారు.

# పూరీ జగన్నాథుడి రథయాత్రలో 600 మందికి అస్వస్థత..

రద్దీ కారణంగా ఇబ్బంది పడ్డారని తెలిపారు. చాలామంది వాంతులు, కళ్లు తిరిగి పడిపోవడం, చిన్నపాటి గాయాలు వంటి లక్షణాలు కనిపించాయని ఆయన వివరించారు. వైద్య సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అస్వస్థతకు గురైన వారిలో చాలామంది ప్రాథమిక చికిత్సతో కోలుకున్నారని, వారిని ఇళ్లకు పంపించేశామని డాక్టర్ కిషోర్ తెలిపారు. ప్రస్తుతం దాదాపు 70 మంది జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వివరించారు. వీరిలో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని, వారికి ప్రత్యేక వైద్య బృందాలు చికిత్స అందిస్తున్నాయని వెల్లడించారు. భక్తుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# పీవీకి నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్

భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, ముఖ్యంగా ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశ గతిని మార్చిన మహనీయుడు పీవీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. పీవీ నరసింహారావు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొంటూ ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. "భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను" అదే విధంగా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పీవీకి నివాళులర్పించారు. తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా పీవీ కీర్తి గడించారని లోకేశ్ గుర్తుచేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పీవీ దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

**బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు**
**రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు**
**తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు రేపు నోటిఫికేషన్**
**ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం**
**జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక**
**విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి**

బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.

**ఏపీలోనూ మొదలైన ప్రక్రియ** ఆంధ్రప్రదేశ్‌లోనూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ వివరాలను పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 30న నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అదే రోజు సాయంత్రంలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. జులై 1వ తేదీ నాటికి పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# సచివాలయం ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు







## సిఫారస్ ఉంటే కోరుకున్న ప్రాంతం...లేకుంటే అంతే
## మూడు అప్షన్ లతో గందరగోళం
## బహిరంగ ప్రకటనతో బదిలీలు చేపట్టాలి
## శివ ప్రసాద్,జెఏసి నాయకులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలో శనివారం పాత కౌన్సిల్ హాలులో కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగుల బదిలీ కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ కౌన్సిలింగ్ లో అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నట్లు సచివాలయం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు శివప్రసాద్,అలీ,భాస్కర్, జ్యోత్స్న,తారకేశ్వర్ రెడ్డి,అమర్ నాథ్,ప్రసాద్,సచివాలయం సెక్రటరీలు, ఉద్యోగులు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వ ఆశయాలను కర్నూలు కమిష నర్ తుంగలో తొక్కారని అన్నారు. ఎన్నడులేని విధంగా రాత్రికి రాత్రే స్వంత నిర్ణయాలు చేసి సచివాలయం ఉద్యోగుల ను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ ప్రకటన విడుదల చేసి బదిలీ ప్రాంతాలు కేటాయించాలి.అయితే నగర పాలక కమిషనర్ స్వంత నిర్ణయం పాటిస్తూ మూడు అప్షన్ ల విధానం పాటించడం తగదన్నారు.ఆ విధానం ద్వారా జిల్లాలోని 133 సచివాలయాల్లో 1300మంది ఉద్యోగులకు తీవ్ర అన్యా యం జరిగే పరిస్థితి నెలకొందని అన్నారు. మరో వైపు ఎమ్మెల్యేల సిఫారస్ లేఖలు ఉన్న వారికీ మాత్రమే గుట్టుగా కోరుకున్న ప్రాంతాలు కేటాయిస్తున్నట్లు తెలుస్తోందని చెపుతున్నారు.ఈ నేపథ్యంలో మూడు అప్షన్ ల విధానం తీసుకువచ్చారని అన్నారు.కనీసం సీరియల్ నెంబర్ తో పనిలేకుండా సీనియరిటి పాటించకుండా బదిలలు చేయడం దుర్మార్గం అని ఆవేదన చెందుతున్నారు.కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సచివాలయం కానిస్టేబుల్ బదిలీల్లో పారదర్శకత పాటించారని చెప్పారు.అయితే కమిషనర్ రవీంద్ర బాబు పారదర్శకతను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం తగదన్నారు.వారి వ్యవహారం చూస్తుంటే పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నట్లుగా ఉందని పేర్కొన్నారు.కావున ఇప్పటికైనా సచివాలయం ఉద్యోగుల బదిలీల్లో అందరికి ఆమోదయోగ్యంగా బదిలీలు చేపట్టాలని,లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోరతామని తెలిపారు.ఈ కౌన్సిలింగ్ లో జిల్లా వ్యాప్తంగా సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



# హైకోర్టు జడ్జి మర్యాదపూర్వకంగా కలిసిన ... కర్నూలు జిల్లా ఎస్పీ.



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ నగరంలోని ప్రభుత్వ అతిథిగృహం లో హైకోర్టు జడ్జి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.ఎస్. భానుమతి వారిని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన కోట ఆది వెంకటసుబ్బారెడ్డి (46) అనే వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఏ కోడూరు గ్రామస్థులు పేర్కొన్నారు. కుటుంబ తగాదాల కారణంగానే వెంకటసుబ్బారెడ్డి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని గ్రామస్తులు అంటున్నారు. నంద్యాల మండలం పెద్ద కొట్టాల రైల్వే గేట్ వద్ద సుబ్బారెడ్డి శవమై కనిపించారు. వెంకటసుబ్బారెడ్డికి తాగుడు అలవాటు ఉందని ఈ విషయం పైన ఇంట్లో గొడవపడి ఉంటాడని అనుకుంటున్నారు. శుక్రవారం ఇంటి నుండి వెళ్లిపోయిన వెంకటసుబ్బారెడ్డి శనివారం ఉదయం రైల్వే గేట్ వద్ద శవంగా మారి పడి ఉన్నాడు. పక్కనే మోటార్ సైకిల్ ఉండటంతో పాటు ఆ పరిసరాల్లో వెంకటసుబ్బారెడ్డికి సంబంధించిన ఆధార్ కార్డు ఉండటంతో రైల్వే పోలీసులు అతనిని గుర్తించి ఏ కోడూరులో అతని బంధువులకు సమాచారం అందించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104 వ జయంతి వేడుకలు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్ లో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పీవీ నరసింహారావు 104 వి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆయన ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా , కేంద్ర మంత్రిగా వివిధ శాఖలను విజయవంతంగా నిర్వహించినారని మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా నడిపినారని మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా చేసి ఈ దేశం యొక్క ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినారని అన్నారు. పీవీ నరసింహారావు తెచ్చిన సరళీకరణ ఆర్థిక విధానాలే ఈనాటికీ కూడా దేశానికి దిక్సూచి అని బహుభాషా కోవిదుడని రాజకీయ దురంధరుడు అని అపర చాణిక్యుడు అని కొనియాడుతూ, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్త కూడా ఇందిరా,రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్, అడుగుజాడల్లో నడిచి,ఈ రాష్ట్రంలో, అదే విధంగా దేశంలో మన వంతుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం ద్వారా రాహుల్ గాంధీని ప్రధాని చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుకుంటున్నామన్నారు . ఆరోజు కాంగ్రెస్ పార్టీ చేసిన సంస్కరణలు వల్లనే ఈరోజు భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఆ ఫలాలు ఈరోజు అందుకుంటున్నమని దీనిని ఈరోజు ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ మేం చేసిన ఘనతేనని చెప్పుకోవటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. మనదేశంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాల వల్ల గుండు సూది కూడా తయారీ కాని దేశంలో ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పి ఆకాశంలోకి దూసుకుపోయే విధంగా రాకెట్లను వివిధ రకాలగా ఆవిష్కరణలు చేయబడి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి అణగారిన వర్గాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కనిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దేశంలో గాని రాష్ట్రంలో గాని ఆరోజు కాంగ్రెస్ పార్టీ అవలంబించిన విధి విధానాలను ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కానీ ఆ విధంగా కాకుండా ఇప్పుడు ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి అక్రమాల వల్ల భారతదేశము నష్టపోతుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్ ,జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, మైనార్టీ నాయకులు హమ్మద్ హుస్సేన్,వెంకటేశ్వర్లు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల మున్సిపాలిటీ ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల మున్సిపాలిటీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ శేషన్న తో మున్సిపల్ ఎంఈ గుర్రప్ప తో కలిసి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నామన్నారు . అలాగే నూతనంగా నంద్యాల మున్సిపల్ కమిషనర్ గా ఛార్జ్ తీసుకున్న శేషన్న తో మున్సిపల్ సిబ్బంది ఏవిధంగా ఉన్నారని అడిగి తెలుసుకున్నారు . అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి నంద్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన సూచనలు చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఈ ఒక్కసారికి సర్దుకొని పోండి!



## కార్యకర్తలకు హితబోధ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28 :** ఏదో పొరపాటున జరిగిపోయింది. ఈ ఒక్కసారికి సర్దుకొని పోండి. మునుముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తాం! అంటూ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు హితబోధ చేస్తూ ఉన్నారు. అసలు హితబోధకు కారణం ఏమిటంటే... బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకుగాను ప్రైమ్ మినిస్టర్ రైజింగ్ ఫర్ ఇండియా పథకం ద్వారా నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులను చేపట్టేందుకు గాను వెలుగోడు మండలానికి చెందిన ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడి ద్వారా ఈర్న పాడు గ్రామానికి చెందిన వ్యక్తికి పనులను అప్పజెప్పారు. సదరు వ్యక్తి పాఠశాలలో పనులను ప్రారంభించిన నాలుగు రోజుల తర్వాత కానీ ఈ విషయం వెలుగులోకి రాలేదు. ఇది గుర్తించిన స్థానిక నాయకులు కొందరు స్థానికేతరులకు పనులు ఎలా ఇస్తారు అంటూ ఆదర్శ పాఠశాలలో చేస్తున్న పనులను ఆపివేయించారు. సర్వ శిక్ష అభియాన్ అధికారుల ద్వారా ఈ పనులను చేపట్టడం జరిగింది. ఈ విషయం స్థానిక శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన కూడా ఈ విషయంపై కాస్త ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా సమాచారం. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పనులను నిలిపివేయడం వల్ల గత 20 రోజులుగా ఆదర్శ పాఠశాలలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. తిరిగి ఈ విషయం వెలుగోడు నాయకులు దృష్టికి వెళ్లడంతో ఈ విషయంపై పంచాయతీ జరిగి నట్లుగా తెలుస్తోంది. ఏదో పొరపాటున జరిగింది కాబట్టి ఈ పనులను సదరు వ్యక్తికే అప్పగించి పూర్తి చేయించాలన్నట్లుగా నిర్ణయించాలని తెలుస్తోంది. మునుముందు ఇలాంటి పొరపాటు జరగవని ఈసారికి సర్దుకుపోండి అంటూ నాయకులు చెప్పినట్లుగా సమాచారం. ఇలాంటి చర్యల కారణంగా కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినే అవకాశం ఉందంటూ స్థానిక నాయకులు ఆందోళనలో పడ్డారు. ఈ ఒక్కసారి కి అంటున్నారు కాబట్టి ఏదో మనం కూడా సర్దుకు పోతే పోలే అంటూ స్థానిక కార్యకర్తలు కూడా మౌనంగా ఉండి పోవడం కొసమెరుపు.

# హజ్ యాత్రను పూర్తిచేసుకొని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బెండకాయల ఇస్మాయిల్.

**పల్లె వెలుగు నంద్యాల.** హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకొని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కర్నూలు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ హాజీ బెండకాయల ఇస్మాయిల్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తిచేసిన నంద్యాలకు వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ బెండకాయల ఇస్మాయిల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.




# జిల్లా వ్యాప్తంగా లాడ్జీలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు
# శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాలో నేర నియంత్రణ కొరకు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు పటిష్టమైన చర్యలలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జి,డార్మిటరీస్ ల పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తల వివారాలను పరిశీలించి, కోత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. అదేవిధంగా రాత్రి వేళలో బస చేసిన ప్రయాణికులను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి,మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా అనుమానితుల వేలిముద్రలను పరిశీలించడం జరిగింది. నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డార్మిటరీస్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నేర నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేశారు.



# జీవో నెంబర్ 4 దివ్యాంగ క్రీడాకారులకు గొప్ప వరం మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**నంద్యాలకు చేరుకున్న పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర రథం.**
**ప్రభుత్వ ఉద్యోగాలలో మూడు శాతం క్రీడా కోటాలో దివ్యాంగ క్రీడాకారులకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వం.**
**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర, జిల్లా పారా స్పోర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు.**

నంద్యాల పల్లె వెలుగు జూన్ 28.:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారుల కోసం నిర్దేశించిన మూడు శాతం కోటాలో దివ్యాంగ క్రీడాకారులకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 4 జారీ చేశారు. ఈ జీవో ద్వారా దివ్యాంగ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయస్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఈ సందర్భంగా జీవో జారీ చేసిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలపడం కోసం, జీవోపై దివ్యాంగ క్రీడాకారులలో అవగాహన పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి నిర్వహణలో శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుండి మొదలుపెట్టిన రాష్ట్ర వ్యాప్త పారాస్పోర్ట్స్ చైతన్య రథయాత్ర శనివారం నంద్యాలకు చేరుకున్న సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు,



ఏ.వి.ఆర్.ప్రసాద్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, యాత్ర నిర్వాహకులు, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి, జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎం.పి.వి రమణయ్య లతో కలిసి పారాస్పోర్ట్స్ చైతన్య యాత్ర గోడ పత్రికలను(పోస్టర్స్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో నంద్యాలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు మూడు వేల నుండి పెన్షన్ ఆరు వేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిందని, అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం దివ్యాంగ క్రీడాకారులకు జీవో నెంబర్ నాలుగు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడం దివ్యాంగ క్రీడాకారులకు గొప్ప వరం లాంటిదన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని,దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో క్రీడలు నేర్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా దివ్యాంగులకు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు కట్టించడంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. డాక్టర్ రవి కృష్ణ, రామస్వామి, ఎంపీ వి రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పెన్షన్ రెట్టింపు చేయడమే కాకుండా క్రీడా పాలసీలో దివ్యాంగ క్రీడాకారులకు ప్రత్యేక వసతులు కల్పిస్తూ, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుస్తూ, విశాఖపట్నంలో 22 ఎకరాలలో ప్రత్యేక దివ్యాంగ క్రీడాకారుల స్టేడియం నిర్మాణానికి పూనుకుని, దివ్యాంగ క్రీడాకారులు ఒలింపిక్స్ లో, అంతర్జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి ఏడు కోట్లు, రజత పతకం సాధించిన వారికి ఐదు కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి మూడు కోట్లు, ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి మూడు కోట్లు, రజత పతకం సాధించిన వారికి రెండు కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి కోటి రూపాయలు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారాస్పోర్ట్స్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు, ఏ వి ఆర్ ప్రసాద్, రాష్ట్ర పారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రలో పాల్గొంటున్న గుంటూరు పారాస్పోర్ట్స్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు జిల్లా పారాస్పోర్ట్స్ సంఘం అధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, జాతీయ స్థాయి పతకం సాధించిన దివ్యాంగ క్రీడాకారుడు వెంకట్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రామలింగం, దివ్యాంగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ్ కిషోర్, జిల్లా పారాస్పోర్ట్స్ సమన్వయకర్త హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, కార్యదర్శి ఇంతియాజ్, సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, దుర్గారావు, కోశాధికారి ఆలా మధు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్ కు వారాంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల ప్రతినిధి. జూన్ 27 . (పల్లె వెలుగు ):నంద్యాల మీదుగా నాందేడ్ నుంచి తిరుపతి, తిరుపతి నుంచి నాందేడ్ కు వారాంతపు ఎక్స్ ప్రెస్ రైలు నడుపనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు నాందేడ్ బి తిరుపతిబినాందేడ్ స్పెషల్ ఎక్స్ప్రెస్ ను జూలై నెలలో రైలు నెంబర్ 07189 ప్రతి శుక్రవారం నాందేడ్ లో సాయంత్రం 4:30 గంటలకు బయలుదేరి నిజామాబాద్ మీదుగా చర్లపల్లి కి రాత్రి 9:30 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు శనివారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి వెళు తుందని, రైలు నెంబర్ 07190 తిరుపతిబి నాందేడ్ మళ్ళీ తిరుపతి లో ప్రతి శనివారం మధ్యాహ్నం 2:20 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 7:45 గంటలకు చేరుకొని చర్లపల్లి కి బయలదేరి ఆదివారం ఉదయం 1:40 గంటలకు చేరుతుందని, అదే రైలు నిజామాబాద్ మీదుగా నాందేడ్ కు ఉదయం 9:30 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. జూలై నెలలో మొత్తం 8 ట్రిప్పులు ఈ వారాంతపు ప్రత్యేక రైళ్లు తిరుగుతాయని, ఈ స్పెషల్ ఎక్స్ ప్రెస్ లు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రయాణికులు ఈ వారంతపు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## కెసి కెనాల్ లోపూడికతీత పనులు కంపచెట్లతొలగింపు

**దొర్నిపాడులోని 24 లాక్ వద్ద పనులను పరిశీలిస్తున్న డీఈ**



దొర్నిపాడు జూన్ 28 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుకేసీ కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను ఆశాఖ డీఈ రవీంద్ర శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 21లాక్ నుంచి 27 వరకు కాల్వలో పూడిక, కట్ట వెంట ఉన్నముళ్లపొదల తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు.దీంతో కేసీలో సాగునీరు చివరి ఆయకట్టు రైతులకు వెళ్లేందుకు వీలు కల్గుతుందన్నారు. పనుల్లో నాణ్యత పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రక్టర్లకు సూచించారు.

# దివ్యాంగులకు ఇంటిస్థల పట్టాతో పాటు పక్కా ఇల్లు మంజూరుకు కృషి చేస్తా




**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నందికొట్కూరు. జూన్ 27 . (పల్లె వెలుగు ):దివ్యాంగుల విన్నపం మేరకు మీకు ఇంటి స్థలంతో పాటు పక్కాగృహాలు మంజూరుకు కృషి చేస్తానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.శనివారం నందికొట్కూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అసెస్మెంట్ ఏ డి ఐ పి పథకం ద్వారా వికలాంగులు, వృద్ధులకు ఉచిత పరికరాలు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మనందరి టీడీపీ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ఏడాది పాలనలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు 90 శాతం నెరవేర్చారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తొలగించడం జరుగుతుందన్నారు. కొందరు దివ్యాంగులు ఇళ్ల పట్టాలు ఇప్పించి పక్కా గృహాలు మంజూరు చేయించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కోరడంతో మీకు అండగా ఉంటూ నా జిల్లా లోని అర్హులైన దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలంతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పల్లె రఘురామిరెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు మండల స్థాయి అధికారులు పాల్గొని దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిబిరంను విజయవంతం చేశారు,




## మానవసేవే మాధవసేవ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు పల్లె వెలుగు జూన్ 28 జమ్మలమడుగు వేపరాల నందు నివాసం ఉంటున్న పల్ల సూర్యనారాయణ(67) అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్,సుబహన్, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,ప్రసన్న కుమార్,పవన్ సాయి మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.




# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**ఉమ్మడి కర్నూలు జిల్లా చెందిన 839 మంది గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసులకు బదిలీలు.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సాధారణ బదిలీల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 839 మంది బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహిళా పోలీసులతో మాట్లాడారు...రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ర్యాంకింగ్ ప్రకారం పిలిచి పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు చేపట్టామన్నారు. బదిలీలు కోరుకునే ఉద్యోగిని తన స్వగ్రామం/వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలను కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను కంప్యూటర్ డిస్ప్లే తెర పై ఉంచామని, అందులో మీకు నచ్చిన సచివాలయాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. విజువల్ ఛాలెంజ్ ( దృష్టి లోపం, అంధత్వం) , మెంటల్లీ డిసెబుల్డ్ (మేధో వైకల్యం), ట్రైబ్స్, దివ్యాంగులు, మెడికల్, స్పౌష్, జనరల్ తదితరులను వారి సమస్యల ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకొని ధ్రువీకరణ పత్రాలను వైద్యుల పర్యవేక్షణలో నిజ, నిర్ధారణ చేసుకుని పారదర్శకంగా బదిలీలు చేపట్టామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ.. .బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం ట్రాన్స్ఫర్ ప్రోసిడింగ్స్ విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా , ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి , పోలీసు వేల్పేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి , సిఐలు తేజమూర్తి, ఆధిలక్ష్మీ, విజయలక్ష్మీ , ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల సామూహి సెలవులు

**ఎంపీడీఓ సావిత్రికి వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు**

దొర్నిపాడుజూన్ 28 పల్లె వెలుగు న్యూస్ పని భారము పని ఒత్తిడి తగ్గించాలని మా న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ను కలిసేందుకు మండలానికి చెందిన గ్రామ - పంచాయతీ కార్యదర్శులు నాగార్జున, ఓబులేసు, మధు, బ్రహ్మానందరెడ్డిలు శనివారం సామూహిక సెలవులు పెట్టారు. ఈసందర్భంగా రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆదేశాల మేరకు ఎంపీడీఓ సావిత్రికి వినతి పత్రం అందజేశారు. సెలవు మంజూరు చేయాలని కోరారు.



# నూతన ఆర్థోపెడిక్ స్పైనల్ హాస్పిటల్ ప్రారంభం





## ప్రారంభించిన వైసిపి మాజీ ఎంపి బుట్టా రేణుక తక్కువ ఖర్చుతో ఆదోని ప్రజలకు వైద్యం అందుబాటులోకి

**ఆదోని రూరల్ పల్లె వెలుగు జూన్ 28** ఆదోని పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా డాక్టర్ రఘు సూపర్ స్పెషాలిటీ ఆర్థోపెడిక్ నూతన హాస్పిటల్ ప్రారంభించారు. శనివారం నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి చైర్మన్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వైయస్సార్సీపి మాజీ ఎంపీ బుట్టా రేణుక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం నూతన హాస్పిటల్ ను ఆమె చేతులు మీదగా రుబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో బుట్టా రేణుక మాట్లాడుతూ ఆదోని ప్రజలకు అతి తక్కువ ఖర్చు వైద్యం హాస్పిటల్ రావడం చాలా సంతోషమన్నారు. స్పైనల్ కార్డ్ కు సంబంధించి చికిత్స ఆదోని ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామన్నారు. పేద ప్రజలకు అతి దగ్గరగా ఈ హాస్పిటల్ వైద్యం అందిస్తుందని ఆమె తెలిపారు.హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ మనిషికి ప్రధానమైనది వెన్నెముక. అలాంటి వెన్నమ్మకు ఈ చిన్న సమస్య వచ్చినా కర్నూల్ బెంగళూరుకు పోవాల్సి ఉంటుందని. ఇప్పుడు అలాంటి సమస్య లేదని. ఇలాంటి చికిత్స అయిన మన హాస్పిటల్ లో అతి తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు వైద్యం అందిస్తామన్నారు. మన హాస్పిటల్ లో అత్యధిక పరికరాలతో వైద్యం అందించడమే కాకుండా. పేద ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. మన ఆదోని పట్టణంలో మొట్టమొదటిసారిగా సూపర్ స్పెషాలిటీ ఆర్థోపెడిక్ క్లినిక్ ప్రారంభించడం మాక్కూడా గర్వించదగ్గ విషయం అన్నారు. మన హాస్పిటల్ లో అన్ని సేవలు ఉన్నాయని. ముఖ్యంగా స్పైన్ సర్జరీ,మనీ ఇన్వెన్షన్స్ ఫైర్ సర్జరీ.ఎండోస్కోపీ స్పైన్ సర్జరీ, జాయింట్ రీప్లేస్మెంట్. ఫిజియోథెరపీ. ఫుల్ ఇఫ్యూటెడ్ ల్యాబ్. ఈసీజీ డిజిటల్ ఎక్రే. తదితర వైద్య సేవలు అందించడమే కాకుండా.

మన ఆసుపత్రిలో ఎంతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో పాటు.నేను చైర్మన్ గా అందుబాటులో ఉంటూ దాదాపు 15 వేల విజయవంతమైన శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆదోని ప్రజలకు రకాల ఎమర్జెన్సీ సేవలు ఇక్కడే ఉంటున్నాయని. ముఖ్యంగా ఇకనుండి అత్యాధునిక శాస్త్ర చికిత్సలు కోసం కర్నూలు బెంగళూరు హైదరాబాదుకు పోవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.ఈ సేవలను ఆదోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రఘు తెలిపారు.

# సచివాలయ ఉద్యోగుల బదిలీలలో లొసుగులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28 :** గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి అనేక లొసుగులు చోటు చేసుకుంటున్నాయని ఉద్యోగులలో ఆందోళన నెలకొంటూ ఉంది. రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయకుండానే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులుగా బదిలీలకు ఆమోదం తెలపడాన్ని సిబ్బంది వ్యతిరేకిస్తున్నారు. మిగులు ఉద్యోగుల భవిష్యత్తు అంటే వారు మాతృ సంస్థల్లో కలుపుతారా? లేక డిప్యూటేషన్ పై వాడుకుంటారా అనేది స్పష్టత లేకుండా ఉందని వాపోతున్నారు. బదిలీల ప్రక్రియకు సంబంధించిన వ్యవహారాలకు గ్రామ సచివాలయ శాఖ దూరంగా ఉండటం, జిల్లా యంత్రాంగానికి బదిలీలకు సంబంధించిన వేకెన్సీ లిస్ట్ అభ్యర్థుల లిస్టు కౌన్సిలింగ్ సెంటర్లలో ప్రదర్శించకుండానే బదిలీల ప్రక్రియకు జిల్లా యంత్రాంగం మొదలుపెట్టిందని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ర్యాంకులతో సీనియర్లతో సంబంధం లేకుండా తమకు నచ్చిన వారిని బదిలీ ప్రక్రియలో ప్రాధాన్యత ఇస్తున్నారని దీనిపైన గ్రామ సచివాలయ ఉద్యోగులు నష్టపోతామని చెప్పి బదిలీలను పారదర్శకంగా మరియు బదిలీ కౌన్సిలింగ్ జరిగిన చోటే వారికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరుకుంటున్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆవేదన తెలుపుతూ గ్రామ వార్డు సచివాలయంలో చేరిన లేదా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి సామాన్య సమస్యలు ఉంటాయని గుర్తు చేస్తున్నారు. వాటి కారణంగా తాము ఉద్యోగాల్లో చేర్తామే కానీ విలాసాలాలతో జల్సాలతో కూడిన వారు ఉద్యోగాలు చేయాలని ఎవరు అనుకోరు అని అంటున్నారు. దీని అర్థం ఏమి అంటే ప్రతి ఒక్కరు కూడా ఇంటి సమస్యలతో ఆర్థిక సమస్యలతో ఉన్నవా రేనని అంటున్నారు. ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు గ్రామ వార్డు సచివాలయ బదిలీల కార్యచరణలో లోపాలు ఉండటమే కాక పారదర్శకంగా బదిలీలు జరగకపోవడం కౌన్సిలింగ్ అని పిలిచి ఉద్యోగులను హేళన చేయడం లాంటివి జరుగుతూ ఉన్నాయని అంటున్నారు. బదిలీల ప్రక్రియ ప్రారంభించే ముందు వేకెన్సీ లిస్ట్ అదేవిధంగా బదిలీలకు అభ్యర్థించిన ఉద్యోగుల సీనియార్టీ లిస్టు ముందుగా ప్రదర్శించాలని కానీ కొన్ని జిల్లాలలో ఈ విధంగా జరగడం లేదని అంటున్నారు. అదేవిధంగా బదిలీ ప్రక్రియ పూర్తి అపారదర్శకంగా అంటే ఏదో మూడు ఆప్షన్లు అడిగి రాశి వెళ్ళమని చెప్పడం వెళ్లిన తర్వాత ఆప్షన్స్ లో వస్తుందా రాలేదా అనేంలో ఉండటం ఇంతలోగా తమకు వచ్చిన వారిని తమను కోరిన వారిని ఇతరులు సిఫార్సు చేయడం వారికి ఆ స్థానాలను కట్టబెట్టడం ఇలాంటివి జరుగుతూ ఉన్నాయని అంటున్నారు. కాబట్టి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగస్తుల బదిలీలను పాదరసంగా చేయాలని చెప్పేసి ఈ బదిలీలను బాయ్ కాట్ చేయాలని ఉద్యోగులు భావిస్తున్నారు. ఇందులో చిక్కుముడి ఇంకొకటి ఏమిటంటే వేసినలైజేషన్ పూర్తి చేయకుండానే బదిలీ చేయడం దేశంలో పోస్టులేని స్థానాల్లో కూడా మిగిలిన ఉద్యోగులను భర్తీ చేస్తామని చెప్పడం పూర్తి అప్రణాళిక బద్ధంగా ఉందని అంటున్నారు. కొసమెరుపు ఏమిటంటే గ్రామ వార్డు సచివాలయ శాఖ ఈ బదిలీలను తమకు ఎటువంటి సంబంధం లేదని చెప్పడం అదేవిధంగా జిల్లా యంత్రానికి తమకు ఇష్టం వచ్చినట్లుగా బదిలీలను చేసుకోమని చెప్పడం ప్రజాస్వామ్యాన్ని మరియు రాజ్యాంగబద్ధంగా జరగకపోవడానికి సూచిస్తుందని అంటున్నారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలోని వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో డబ్రాల మాస్క్ దగ్గరలోని "సఖి" వన్ స్టాప్ సెంటర్ -ఓ ఎస్ సి కేంద్రాన్ని నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిద రకాల సేవలపై ఆరాతీసి అక్కడి పరిస్థితులను పరిశీలించి తన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ సెప్టెంబర్ 2024 లో ప్రారంబించడం జరిగిందని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్లు హింసకు గురైన మహిళలకు అవసరమైన సేవలు అందించటం, బాధిత మహిళలకు న్యాయసహాయం, వైద్య సహాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు కల్పించడం మరియు పోలీసు, లీగల్, మెడికల్, పునరావాసం వంటి విభాగాలతో సమన్వయం చెయ్యడం జరురుతుందని అన్నారు. మహిళలకు హింస నుండి రక్షణ, సాయంగా ఉండే కేంద్రాలుగా ఉంటూ మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల హింసలపై ఒకే చోట అన్ని సేవలను అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయిని, ప్రతి జిల్లా కేంద్రంలో కనీసం ఒక వన్ స్టాప్ సెంటర్ ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. మీరు ఓ ఎస్ సి గురించి తెలుసుకోవాలంటే 181 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చెయ్యవచ్చు లేదా మీ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని,నంద్యాల ఓ ఎస్ సి లో 13 మంది సిబ్బంది పనిచేస్తున్నారని,ప్రస్తుతం ముగ్గురు బాధితులు ఓ ఎస్ సి లో ఉన్నారని తెలిపారు. ఓ ఎస్ సి లో ఎటువంటి సమస్యలు లేవని చెప్పారన్నారు. " వన్ స్టాప్" సెంటర్( ఓ ఎస్ సి)ద్వారా అందించే ముఖ్యమైన సేవలు: 1. తాత్కాలిక నివాసం (సురక్షిత ఆశ్రయం): 5 రోజుల వరకూ ఉచితంగా ఉండే ఏర్పాటు. 2. అత్యవసర మరియు ప్రాథమిక వైద్య చికిత్స అందించడం. 3. ఉచిత లీగల్ సలహాలు మరియు అవసరమైతే లాయర్ సాయం. 4. పోలీసు సహాయంతో ఎఫ్ ఐ ఆర్ నమోదు, పోలీస్ స్టేషన్కు సమన్వయం చెయ్యడం 5. మానసిక, భావోద్వేగ



సమస్యల పరిష్కారానికి సైకాలజికల్ కౌన్సిలింగ్ నిర్వహించడం. 6. అవసరమైన శిక్షణలు, జీవనోపాధి అవసరమైన పునరావాస అవకాశాలు కల్పించడం జరుగుతుంది. 7. మహిళలు శక్తి యప్ ద్వారా ఈ ఒన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చు. ఈ కార్యక్రమలో అడిషనల్ ఎస్పీ తో పాటు మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ,ఉమెన్ అండ్ చైల్డ్ డైరెక్టర్ లీలావతి ,సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 9 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. జి.రాజుకు రూ.28వేలు, ఎన్.గిరిజా బాయ్కి రూ.55వేలు, ఎస్. బాలయ్యకు రూ.41,300, ఎం.లక్ష్మీదేవికి రూ.66,461, పి.రాజేష్ కుమార్ కు రూ.35వేలు, వి.సుబ్రహ్మణ్యంకు రూ.30,786, జి.సునీల్ కుమార్ రెడ్డికి రూ.1,31,655, రేష్మా అంజూమ్ కు రూ.83,826, కాసెట్టి మాధవికి రూ.32,255ల చెక్కులు మంత్రి టీజీ భరత్ అందజేశారు. మొత్తం రూ. 5,04,283ల చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామ సభల సక్రమ నిర్వాహనే ప్రజాస్వామ్య అమలుకు నాంది



**నంద్యాల ప్రతినిధి. జూన్ 27 . (పల్లె వెలుగు ):**ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షరాలు ప్రసన్న కుమారీ ఆధ్వర్యంలో జులై నెలలో జరుగబోయే గ్రామ సభలు పక్కడబందిగా, జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీలలో పూర్తి స్థాయిలో పంచాయతీ రాజ్ చట్టములో తెలిపిన విధముగా వారం రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించే విధముగా షెడ్యులు ను తయ్యారు చేసే విధముగా అన్ని మండలాల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నంద్యాల జిల్లా పంచాయతీ కార్యాలయములోని అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భముగా ప్రసన్న కుమారీ మాట్లాడుతూ గ్రామభ్యుదయమే దేశాభివృద్ధికి మూలం గాంధీ కళాలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామ సభలు సక్రమంగా నిర్వహించాలని.74 వ రాజ్యాంగం సవరణాల ద్వారా స్థానిక ప్రభుత్వాలు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు డైరెక్ట్ గా గ్రామ పంచాయతీలకు కేటాయించి ఆ నిధులను సక్రమంగా అమలు చేసుకోవ డా నికి గ్రామములోని ఓటు హక్కు కల్గిన ప్రతి ఓటరు గ్రామ సభలో పాల్గొని సమైక్యంగా చర్చించి నిధుల సక్రమంగా వినియోగించుకోవడానికి గ్రామ ప్రజలందరూ కలిసి నిర్ణయము తీసుకోవడము కొరకే గ్రామ సభల ముఖ్య ఉద్దేశం. కావున మా ఐక్య వేదిక గ్రామాలలో తిరిగి గ్రామ సభలపై అవగాహన కల్గిస్తూ చైతన్యం చేస్తూ ఉన్నదని తెలిపారు. గ్రామ కార్యదర్శి గ్రామ సభల విషయము గ్రామాలలో దండోరా వేయించి, ప్రధాన కూడాళ్లలో నోటీసులు అంటించి ఆ గ్రామములోని వివిధ ప్రజాసంఘాల నాయకులను, పొదుపు సంఘం లీడర్లను అందరిని ప్రత్యేకంగా ఆహ్వానించి గ్రామ సభలు విజయవంతం చేయడానికి ప్రయత్నించాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి రహంతుల్లా, నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శివ శంకర్, మహిళా విభాగపు కోశాధికారి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సచివాలయ కార్యదర్శుల బదిలీలు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 5 మార్గదర్శకాల ప్రకారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అర్బన్ సచివాలయాల కార్యదర్శుల బదిలీలు పారదర్శకంగా చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో బదిలీలపై కౌన్సిల్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మొత్తం 308 సచివాలయాలు ఉండగా, 173 అడ్మినిస్ట్రేటివ్, 235 ఎడ్యుకేషన్, 248 వెల్ఫేర్, 208 శానిటేషన్ కార్యదర్శులు ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. వీరికి ప్రస్తుతం పని చేస్తున్న వార్డు, వారి సొంత వార్డు మినహా ఇతర వార్డులకు బదిలీలు చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆదివారం ప్లానింగ్, అమెనిటీస్ కార్యదర్శుల బదిలీలపై కౌన్సిల్ జరగనుందని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి, ఆదోని కమిషనర్ ఎం.క్రిష్ణ, నందికొట్కూరు కమిషనర్ బేబి, డోన్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మిగనూరు కమిషనర్ ఎం.గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి.






**సేంద్రియ ఎరువులు వాడకం పెంచాలి..**
**అసోసియేట్ డీన్ డాక్టర్ వి .జయలక్ష్మి..**

మహానంది, పల్లె వెలుగు వ్యవసాయ సాగులో రైతులు రసాయనిక ఎరువులవాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడకం పెంచితే అధిక దిగుబడులతో కూడిన లాభాలుంటాయని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి .జయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో సేంద్రీయ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకొని, వరి సాగులో అధికదిగుబడులు పొందాలన్నారు.రసాయన ఎరువుల వాడకం మూలంగా భూసారం తగ్గుతుందని,భూమికి సారం సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా వస్తుందన్నారు.ఒకసారి వరి పంట సాగు తర్వాత పప్పు దినుసులు, ఆకుకూరలకు సంబంధించిన పంటలను సాగు చేస్తే పొలంలో భూసారం సమృద్ధిగా పెరుగుతుందని తెలిపారు.డాక్టర్ ఎల్. విజయ భాస్కర్ మాట్లాడుతూ.. జీవన ఎరువుల వినియోగించి, భూసారాన్ని పెంచుకొని, మన తదుపరి తరాలకు సారవంతమైన భూమిని అందజేయాలని కోరారు. వ్యవసాయ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ.. వరిలో కలుపునివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్లు డాక్టర్ పి.వి. గీతా శిరీష , డాక్టర్ వి.వి. శివజ్యోతిలు రైతులకు సమగ్ర పోషక యాజమాన్యంలో మెళకువలు, సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు శిక్షణా ఇచ్చారు. అనంతరం ఐ కార్ (ఎస్సీ ఎస్పీ) షెడ్యూల్ కులాల సబ్ ప్లాన్ కింద తమ్మడపల్లె గ్రామంలోని ఎస్సీ రైతులకు జీవన ఎరువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపక బృందం, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో
# చెరువు అభివృద్ధి పనులు.

రుద్రవరం. పల్లె వెలుగు: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో వి నాగిరెడ్డిపల్లె చెరువు అభివృద్ధి పనులు చేపట్టినట్లు సాగునీటి సంఘం అధ్యక్షులు ఎల్ చిన్న నరసింహులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డి పల్లె (సోమయాజుల పల్లె) చెరువుకు దాదాపుగా రూ 6,50,000 వర్క్ శాంక్షన్ అయినట్లు తెలిపారు. ఓ ఎన్.ఎం స్కీం కింద ఎమ్మెల్యే సహకారంతో దాదాపుగా 6,50,000 గ్రాండ్ రిలీజ్ అయినట్లు వారు తెలిపారు ఈ గ్రాంటును చెరువులోపలికి నీరు పుష్కలంగా రావడం కోసం వంకను లోతుగా తవ్వడానికి వినియోగిస్తున్నట్లు వారు తెలిపారు. మజ్జిగ వేణు, భాస్కర్ రెడ్డి ,లింగాపురం ప్రసాద్ తదితరులు సమన్వయం తో పనులు ప్రారంభించినట్లు చైర్మన్ తెలిపారు.






# వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలి









**ఎన్టీఆర్ వైద్య సేవ సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీ వేసి పర్యవేక్షించాలి**
**20 ఏళ్లు దాటిన పాఠశాల భవనాల స్థితిని తనిఖీ చేయాలి**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయం - అనుబంధ శాఖలు, వైద్యం %ఆ% ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య అంశాల పై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.. సమావేశంలో మంత్రి టీజీ భరత్ తో పాటు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయం పై జరిగిన చర్చలో భాగంగా డ్రోన్ ల మంజూరు కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 కాగా ఇందులో 17 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించగా, మిగిలిన రైతు గ్రూపులను కూడా త్వరితగతిన ఏర్పాటు చేసి లక్ష్యాన్ని సాధించాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ స్ప్రేయర్ ల వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ధి గురించి మండల వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు... ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా నెట్వర్క్ ఆస్పత్రులు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారని ఆదోని ఎమ్మెల్యే ప్రస్తావించగా మంత్రి స్పందించి పథకం సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీని వేసి పర్యవేక్షించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ అంశంలో లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారని, అంత ధర ఉందా అని ఈ అంశం మీద దృష్టి పెట్టి, రెర్పై చేయాలని మంత్రి డిఎంహెచ్ఓ ను ఆదేశించారు.. ఆసుపత్రులలో ఐసీయూ, తదితర విభాగాలకు సంబంధించిన ముఖ్యమైన పరికరాలను ఏపిఎంఎస్ఐడీసీ (%ఖఅఅఋఞ% ఘఋఅ%ఞఋఅఎఅ ఎకీఅఫ్తఫ్%) లో కాకుండా సిఎంసి (%ఎకీఎఞఆఋఅఎఅఆఅఋణఋఆఞ ఘఋఅ%ఞఋఅఎఅ ఎకీఅఫ్తఫ్%) లో తీసుకోవాలని మంత్రి సూచించారు. పారిశుద్ధ్యం అంశంపై చర్చలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ లో నాణ్యత ఉండలని, స్థానికంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోట నుంచి నాణ్యత గా ఉన్న బ్లీచింగ్ పౌడర్ సరఫరా చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు.. విద్య పై చర్చలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 20 నుండి 25 సంవత్సరాలు దాటిన పాఠశాలల భవనాల స్థితిని తనిఖీ చేయించాలని మంత్రి ఉమ్మడి జిల్లాల డిఈఓ లను ఆదేశించారు...పాతపడిన భవనాల్లో పిల్లలకు ప్రమాదాలు జరుగకుండా ముందుగానే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హంద్రీ నది మొదలు నుండి ఓల్డ్ టౌన్ చివర తుంగభద్రలో కలిసే వరకు సిల్ట్ బాగా పెరిగిపోయిందని, కొంచెం వరద వచ్చినా, సమీపంలో నివాసం ఉండే ఇళ్లల్లోకి నీరు వెళ్లే అవకాశం ఉంటున్నాయ.. ప్రతిపాదనలు సిద్ధం చేయమని చెప్పామని , చేశారా అని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆరా తీశారు.. ప్రతిపాదనలు పంపామని ఎస్ఈ మంత్రి కి తెలుపగా, అందుకు సంబంధించిన ఒక కాపీ తనకు కూడా ఇవ్వాలని మంత్రి ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు... ఎం ఎల్ సి మధుసూదన్ మాట్లాడుతూ కౌతాళం మండలంలో దాదాపు 300 ఎకరాల్లో పండ్ల తోటలు వేశారని, అయితే ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సలహాలు, సూచనలు అందించడం లేదని ఎమ్మెల్సీ తెలిపారు.. జిల్లాలో పండ్ల తోటల విస్తీర్ణం పెంచే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్సీ కోరారు... ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 80% వర్షపాతం నమోదు కావడం వల్ల విత్తనం వేస్తున్నారని, రైతులు ఎక్కువగా పత్తి విత్తనం సాగు చేస్తున్నందువల్ల పత్తి విత్తనాలకు సబ్సిడీ ఇవ్వాలని సూచించారు. గతంలో నకిలీ విత్తనాలతో ఆదోని ప్రాంత రైతులు తీవ్రంగా నష్ట పోయారు కాబట్టి ఇప్పుడు ఆ విధంగా జరగ కుండా చూడాలని సూచించారు. కౌలు రైతులకు 25 వేలు సి సి ఆర్ కార్డులు లక్ష్యంగా ఉందని, లక్ష్యం మేరకు అందరికీ కార్డులు జారీ చేసి, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ రుణాలు తదితర ప్రయోజనాలన్నీ కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. జిల్లాలో గత ఏడాది మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ ఏడాది రైతులు నష్టపోకుండా అధికారులు విస్తృతంగా పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఆదోని తల్లీ,పిల్లల ఆసుపత్రి లో ఎక్కువగా ప్రసవాలు,శస్త్ర చికిత్సలు జరుగుతున్నందున 100 పడకల ఆస్పత్రి గా మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ టి ఆర్ వైద్య సేవ సక్రమంగా అమలు జరగడం లేదని, రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు.. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలుకు ప్రతినెల రూ.20 నుంచి 25 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. అటు ప్రభుత్వం నుండి ఇటు రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, రోగులు అన్యాయానికి గురవుతున్నారని, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతం నుంచి చదువు రాని వారు ఆస్పత్రుల్లో వైద్యం కోసం అప్పుల పాలై ఆస్తులు అమ్ముకుంటున్నారని, ఈ అంశంపై విజిలెన్స్ పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.. జిల్లా పశ్చిమ ప్రాంత గ్రామాల లో మరుగు దొడ్ల అదుగుతున్నారని, అవసరమైన వారికి మరుగుదొడ్లు మంజూరు చేసి నిర్మించాలని కోరారు. ఆదోని అసెంబ్లీకి కొత్తగా కేజీబీవీస్కూల్ లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు స్కూళ్లలో పేద పిల్లలకు ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని ఎ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో రైతులు పొగాకు పంట వేసి తీవ్రంగా నష్టపోతున్నారని, కంపెనీలు పొగాకును కొనుగోలు చేయకపోవడం వల్ల, అలస్యం అయి పొగాకు నాణ్యత తగ్గిపోతుందని, తద్వారా రైతులు నష్టపోతారని తెలిపారు..ప్రభుత్వం ఈ అంశంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. వచ్చే ఏడాది పొగాకు కొనుగోలులో ఇలాంటి సమస్య మళ్ళీ రాకుండా రైతులకు ముందుగానే అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. జొన్నల కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయాలని, ఏ నియోజకవర్గంలో జొన్నలు ఆ నియోజకవర్గంలోనే కొనుగోలు చేసేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఎమ్మెల్యే కలెక్టర్ కు సూచించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్నందున ఆళ్లగడ్డలో బ్లడ్ బ్యాంకు , ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆస్పత్రిలో తగినంతమంది డాక్టర్లు, అవసరమైన ఎక్విప్మెంట్ ఉండడం లేదని, వాటిని సమకూర్చాలని ఎమ్మెల్యే కోరారు. కూటమి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల కొంత మంది కి తల్లికి వందనం డబ్బులు రాలేదని, సాంకేతిక కారణాలను సరిచేసి వెంటనే వారికి డబ్బు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులను కోరారు. అలాగే కొంతమంది పొదుపు మహిళలకు తల్లికి వందనం డబ్బులు రాగా బ్యాంకర్లు ఆ డబ్బులను పాత అప్పులకు జమ చేసుకుంటున్నారని, ఇది సరికాదని, అలా అప్పులకు జమ చేసుకోకుండా, తల్లికి వందనం డబ్బులను మహిళలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. ఆళ్లగడ్డ లో శిల్పా వెంచర్ కు అనుమతులు లేకుండా కేసీ కెనాల్ మీద వెంచర్ వేశారని, దీని వల్ల 7,000 ఎకరాలకు నీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఈ అంశంపై అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కేసీ కెనాల్ ఆయకట్టు చివరి భూముల వరకు నీటిని అందించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే కళ్యాముందే తెలుగు గంగ ప్రవహిస్తున్నా, తమ నియోజకవర్గంలో ఆయకట్టుకు నీరు రావడంలేదని, సాగుభూమి ఎక్కువగా ఉంది కానీ, భూములకు నీరు తక్కువగా ఉందని , ఇది చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే తెలిపారు. ఫీల్డ్ మీదికి అధికారులు రావడంలేదని, రైతులకు పంట లకు నీరు ఎప్పుడు వదులుతారు , ఎంత నీరు ఇస్తారు అని చెప్పకపోవడంతో రైతులు పంటలు వేసుకుని, నీరు రాక ఇబ్బందులు పడుతున్నారని, ఈ అంశంలో వ్యవసాయ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు తగిన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లా డుతూ ఈమధ్య జరిగిన పదవ తరగతి మూల్యాంకనంలో చాలా పొర పాట్లు జరగడం వల్ల విద్యార్థులు మానసిక క్షోభ కు గురి అయ్యారని, గూడూరు జడ్పీటీసీ సభ్యుని కుమార్తె హిందీ పరీక్షలో 58 మార్కులు సాధించగా, వాటిని తక్కువగా భావించిన ఆ విద్యార్థి రీవాల్యుయేషన్ పెట్టుకోగా అందులో 98 మార్కులు వచ్చాయని తెలిపారు.. ఇలా జరుగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లాపరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు...







# గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి విద్యావంతులుకండి

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి




**శిరివెళ్ళ : పల్లె వెలుగు**–మండల పరిధిలోని. యర్రగుంట్ల గ్రామంలో గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి మంచి విద్యావంతులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి అన్నారు. మండల పరిధిలోని ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కార్యాలయం నందు ఆమె మాట్లాడుతూ కళాశాల లో అన్ని నూతన వసతులు కల్పించడం జరిగింది అని, కళాశాలలో ఐదు రకాల కోర్సులు ఉన్నాయని తెలియజేశారు విద్యార్థుల నాణ్యమైన బోధనకై మా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోచేరండి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అందించే లెక్చరర్ లు ఉన్నార అన్నారు. 1 బీఎస్సీ హానర్సలో కంప్యూటర్ సైన్స్ మ్యాథమెటిక్స్ 2. బీకాం హనర్స్ లో కంప్యూటర్ అప్లికేషన్స్, కామర్స్, 3 బిఎస్సి హానర్స్ లో కెమిస్ట్రీ బాటని 4. బీఎస్సీ హనర్స్ లో జువాలజీ బాటని, 5 బి ఏ హానర్స్ లో హిస్టరీ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులు ఉన్నాయన్నా రు. ఈ సంవత్సరం అడ్మిషన్లు ఆన్లైన్లో చేయబడునని తెలిపా రు. కళాశాలలో విద్యార్థులు త్వరగా చేరాలన్నారు. క్రమ శిక్షణకు నాణ్యమైన విద్యకు సత్ ప్రవర్తనకు ప్రాధాన్యత ఇవ్వబడును. మంచి వాతా వరణంలో కళాశాలలో తరగ తుల నిర్వహణ లో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. పీహెచ్డీ, నెట్ మరియు సెలెట్ వంటి విద్యార్హత లు గల అను భ వజ్ఞులైన అధ్యాపకులచే విద్య బోధన నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ప్రయోగ శాలల అన్ని సౌక ర్యాలు ఉన్నా యన్నారు. రకరకాలైన పుస్త కాలతో కూడిన గ్రంధాలయం ఉంద న్నారు. వివిధ రకాలైన క్రీడల లో మంచి శిక్షణ ఇస్తున్నా మన్నారు. విద్యార్థినీ విద్యార్థు లకు ప్రత్యేక టాయిలెట్ సౌక ర్యం ఉందన్నారు. కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉంద న్నారు. స్కిల్ హబ్ ఎంటర్ ప్రిపరేషన్ షిప్ డెవలప్మెంట్ సెల్ ద్వారా నైపుణ్యం పెంపొందించి సర్టిఫికెట్ కోర్సు ల నిర్వహణ ద్వారా విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్నారు. పీజీ ఎంట్రన్స్ ఎక్జామినేషన్స్ కొరకు ఉచిత శిక్షణ , ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సిసి యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ అడ్మి షన్ల కొరకు సీనియర్ అసి స్టెంట్ సిహెచ్ శివప్రసాద్ 9885140595 కు, సీనియర్ అసిస్టెంట్వై గురు రమేష్ 8187879784 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఇంద్రావతి తెలిపారు.

# దళితుల భూములు జోలికొస్తే క్రిమినల్ కేసులు పెడతా

## సమత సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు రంగయ్య



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 29** చిన్నహుల్తీ దళిత భూముల అక్రమణలపై సమతా సైనిక్ దళ్ ఉక్కుపాదం దళితుల భూములను అక్రమంగా ఆక్రమించుకున్న అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టిస్తున్న సమతా సైనిక్ దళ్ రంగయ్య పొలం లో దిగి దగ్గర ఉండి దున్నించి ఇచ్చిన రంగయ్య దళితుల పొలాలు స్థలాల జోలికి వస్తే సహించను ప్రతీ దళితునికి అండగా సమతా సైనిక్ దళ్ ఉంటుంది సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు పరమేష్ ఆధ్వర్యంలో సివిల్ సమస్యల పరిష్కరిస్తామని వారు తెలిపారు

## వ్యవసాయ సహకార చైర్మన్ గోపాల్ ఎంపిక



**నందవరం పల్లె వెలుగు జూన్ 28** నందవరం మండల వ్యవసాయ సహకార పరపతి చైర్మన్ గా ధర్మాపురం గోపాల్ ఎంపికకు సహకరించిన సీనియర్ నాయకులు,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు

## రామాలయానికి నక్షత్ర హారతి అందజేత



**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా గణపురం మండల కేంద్రంలోని గాంధీనగర్ వాస్తవ్యులు ఎలిగేటి సంధ్యారాణి మురళి ఆర్టిసి డ్రైవర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించి పూజ అనంతరం ఆలయానికి 5,000 రూపాయలతో నక్షత్ర హారతిని ఇతర పూజ సామాగ్రిని ఆలయానికి అందజేశారు.పూజ అనంతరం ఆలయ అర్చకులు మురళి సంధ్యారాణి దంపతులకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్,కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్,బండారు శంకర్,బటిక స్వామి,మాదాసు అర్జున్,బూర రాజగోపాల్,మాదాసు మొగిలి,పాండవుల భద్రయ్య,దయ్యాల భద్రయ్య,ఉయ్యాల బిక్షపతి,తదితర సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గాజర్ల రవికి నివాళులర్పించిన నేతలు..

**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** మారేడుమిల్లి ఎన్కౌంటర్ మృతుడు కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ చిత్రపటానికి శనివారం భూపాలపల్లి జిల్లా గౌడ సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. సంస్మరణ సభకు హాజరై, గాజర్ల రవి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. జోహార్ కామ్రేడ్ రవన్న అంటూ నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, మాజీ కౌన్సిలర్ తాటి అశోక్, నల్లబెల్లి సదానందం, బత్తుల బాబురావు, గంధం రమేష్ తదితరులు ఉన్నారు.



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలి

## అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి శాశ్వతంగా ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేయాలి

## సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్
## విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు
## మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు

**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో విసికె పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ బహుజన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి లక్షలాది రూపాయలు అన్యాయంగా వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని ప్రైవేట్ విద్యాసంస్థలను శాశ్వతంగా మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విద్యార్థి నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికైనా రాబోయే రోజుల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉచిత విద్యాను మెరుగుపరచాలని పేద విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలను పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల పక్షాన ప్రభుత్వ కళాశాల పక్షాన ప్రభుత్వ పాఠశాలల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలు ప్రభుత్వ కళాశాలల ప్రభుత్వ పాఠశాలలు సమస్యలు పరిష్కరించక పోతే విద్యార్థులను భారీ ఎత్తున ఏకం చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ధర్నాలు రాస్తరోకలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్,విద్యార్థి నాయకులు అనిల్,రాజశేఖర్,నిఖిల్,జానీ,అఖిల్,అభిషేక్,రాజు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.... ఎస్సై మహమ్మద్ రఫీ.



**రుద్రవరం. పల్లె వెలుగు:** మండలంలోని ఆయా గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం రుద్రవరం మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై వరప్రసాద్ ఆళ్లగడ్డ మండలం రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారన్నారు. ఆయన స్థానంలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న తనను రుద్రవరం మండల పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో బాధ్యతలు స్వీకరించామన్నారు. మహిళలు, చిన్నపిల్లల నేరాలు జరిగిన సమయంలో సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు.

## రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు బదిలీ.



**రుద్రవరం.పల్లె వెలుగు:** రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీపతి నాయుడు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ముత్తుజా ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా రుద్రవరం రేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడును అనంతపురం సోషల్ ఫారెస్ట్ కు బదిలీ చేశారు. దీంతో ఆయన బాధ్యత నుంచి రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ గా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ముత్తుజా బాధ్యతలు స్వీకరించారు. వీరి ఇరువురికి సిబ్బంది శాలువా పూలమాలలతో సన్మానించారు.

# ఏసీబీ డీఎస్పీ అంటూ బెదిరింపులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28 :** ఏసీబీ డిఎస్పి అంటూ రెండు ప్రధాన కార్యాలయాలకు ఫోన్ చేసి బెదిరించిన సంఘటన శనివారం నాడు వెలుగు చూసింది. బండి ఆత్మకూరు తాసిల్దారు పద్మావతి ఎంపీడీవో దస్తగిరి తో పాటు సీనియర్ అసిస్టెంట్ నరసింహులు ఇద్దరు వీఆర్వోలకు ఏసీబీ డిఎస్పి అంటూ గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ఫోన్ చేసి బెదిరించినట్లుగా తెలుస్తుంది. మొదట్లో తాసిల్దార్ కు ఫోన్ చేసి నేను ఏసీబీ డిఎస్పి నందు మాట్లాడారు. అదే వ్యక్తి పలుమార్లు తాసిల్దార్ కి ఫోన్ చేయడంతో నేను సమావేశంలో ఉన్నాను మళ్ళీ ఫోన్ చేస్తానంటే తాసిల్దారు చెప్పగా మీ సీనియర్ అసిస్టెంట్ తో కాల్ చేయమని చెప్పాడని సీనియర్ అసిస్టెంట్ ద్వారా ఫోన్ నెంబర్ తెలుసుకొని తర్వాత ఎంపీడీవో కూడా కాల్ చేశాడు. మరో రెండు రోజుల్లోనే పదవీ విరమణ చేయబోతున్నారు కదా! నా గురించి మీకు తెలియదా నేను ఏసీబీ డిఎస్పి అంటూ సంభాషణలు జరిపినట్లుగా తెలుస్తుంది. ఎంపీడీవో గట్టిగా మాట్లాడేసరికి ఫోన్ కట్ చేసిన తర్వాత సీనియర్ అసిస్టెంట్ కు మళ్ళీ కాల్ చేసి మీరు డబ్బులు తీసుకున్నట్లు నా దగ్గర ఫోన్ పే స్క్రీన్ షాట్ ఉందని నేను చెప్పింది వినాలంటూ బెదిరించే ప్రయత్నం చేశాడు స్క్రీన్ షాట్ ను నాకు పంపించండి అంటూ సీనియర్ అసిస్టెంట్ తో పరిచితుడు వెంటనే ఫోన్ కట్ చేసినట్లుగా తెలుస్తోంది. తర్వాత మరో ఇద్దరు విఆర్వోలకు కాల్ చేశాడని ఉద్యోగులు అంటున్నారు. ఏసీబీ డిఎస్పి నంటూ రెండు ప్రభుత్వ కార్యాలయాలకు ఫోన్లు రావడంతో సిబ్బంది హ డలిపోయారు. బండి ఆత్మకూరు తాసిల్దార్ 9845745866 అనే నంబర్ నుండి ఫోన్ కాల్స్ వచ్చాయని సమాచారాన్ని వెంటనే జిల్లా పోలీసు అధికారులకు తెలపడం జరిగిందని ఆమె తెలిపారు.. బ్యాంకుల ఖాతాలలో నుండి సొమ్మును కాజేయడానికి అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్స్ చేయడం అధికమైపోయిందని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఇలాంటి ఫేక్ కాల్స్ విషయంలో ప్రజలు ఆలోచించి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తే పోలీస్ శాఖకు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఆపరిచిత వ్యక్తి ఎవరో! అన్న విషయాన్ని వెలుగులోకి తెచ్చేందుకు పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తాసిల్దార్ పద్మావతి తమకు వచ్చిన బెదిరింపు కాల్స్ సంబంధించిన ఫోన్ నెంబర్ ఆధారంగా పోలీసులు విచారణ జరపాల్సిన అవసరం కూడా ఉంది. ఏసీబీ అధికారులు అంటూ ఇలా బెదిరింపు కాల్స్ రావడం మండల చరిత్రలో ఇదే కావడం ప్రధమంగా చెప్పుకోవచ్చు.

## నీటి వనరులను పరిశీలించిన ఎంపీడీఒ :- సి శివ మల్లేశ్వరప్ప



**శిరివెళ్ళ : ( పల్లె వెలుగు)** మండల కేంద్రంలోని పలు వీధులలో ఉన్నటువంటి నీటి వనరులను ఎంపీడీఒ సి శివమల్లేశ్వరప్ప శనివారం పరిశీలించారు. స్మాల్ స్టోరేజ్ బ్యాంకులకు పంపినిచేస్తున్న మోటార్ల పనితీరును పైపులైఫన్ లను స్టోరేజ్ బ్యాంకుల శుభ్రతను ఆయన పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రం చేస్తున్నారా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి సమస్య తలేత్తకుండా సకాలంలో నీటి సరఫరా జరుగుతున్నదా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జండా పేట, ఖర్జూరపేట, ముళ్ళపేట తదితర కాలనీలలో పర్యటించారు. ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప పర్యటించి నీటి వనరుల వినియోగం మరియు శుభ్రత పనితీరు గురించి పరిశీలించి ప్రజలను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు.. 44 మందికి స్థానచలనం

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 44 మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయి అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా పలువురు అధికారులకు కీలక పోస్టింగులు కేటాయించారు. బదిలీ అయిన వారిలో వై. నాగేశ్వరరావును సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఏసీపీగా నియమించారు. అదేవిధంగా, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీగా, సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు.

# బీసీలపై రాజకీయ పార్టీలది సవతి తల్లి ప్రేమ

**-42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే ఎన్నికలకు పోవాలి**
**-లేకుంటే జులై మొదటి వారంలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**వరంగల్ జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని, జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా బీసీలకు ఇచ్చేంత వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని, గల్లి నుండి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన హన్మకొండ ఫాతిమా నగర్ వైష్ణవి గ్రాండ్ హొటల్లో స్థానిక సంస్థల ఎన్నికలు - బీసీల రిజర్వేషన్ల పెంపు అనే అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. నెల రోజుల్లో రిజర్వేషన్లు నిర్ణయించి ఎన్నికల సంఘానికి నివేదించాలని హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం ఇంకా చర్యలు చేపట్టడం లేదన్నారు. బిజెపి నాయకులు గల్లీలో ఒక మాట ఢిల్లీలో మరో మాటతో రోజుకొక మాట చెప్తూ బీసీలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బీసీల వ్యతిరేక పార్టీ అని, కాంగ్రెస్, బిజెపిలు మాత్రమే రిజర్వేషన్లను తేల్చాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లోగా సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. బిజెపికి బీసీల ఓట్లు కావాలంటే 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పుడు గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే, బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలను బీసీలకు అప్పగించాలని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని మీ బాపు కేసీఆర్ తో ప్రకటింపజేయాలని, అప్పుడే బీసీలు బీఆర్ఎస్ పార్టీని నమ్ముతారన్నారు. అసలు స్థానిక సంస్థల కోటాలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 18 శాతానికి కుదించి బీసీలకు తీరని అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని, అలాంటి బీఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపి, బీసీలకు మద్దతిచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చామన్నారు. అలాగే బీసీలు అంటే చిన్నచూపు చూస్తున్న బిజెపి రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదింపజేసి, గవర్నర్ కు పంపిన బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఉందని, త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి, 42 శాతం బీసీ బిల్లును ఆమోదింపజేయాలని, లేకుంటే తెలంగాణలో బిజెపిని మట్టి కరిపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డా: చిర్ర రాజు, టి శోభరాణి, మాదం పద్మజాదేవి, కాసగాని అశోక్ గౌడ్, డా: సంగాని మల్లేశ్వర్,వల్లాల జగన్ గౌడ్, పంజాల మధు, తెల్లా కిషోర్, తెల్లా సుగుణ, బూర్గుల ప్రమోద, బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ గాజర్ల రవి గణేష్ సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జీఎస్సార్,రేవూరి



**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కింటుకూరు మారేడుమిల్లి అడవీ ప్రాంతంలో ఈనెల 18వ తేదీ ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. కాగా, వారి సంస్మరణ సభ శనివారం గాజర్ల స్వగ్రామం వెలిశాలలో జరుగుతుంది. ఈ సంస్మరణ సభలో భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు. గాజర్ల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేలిద్దరూ పరామర్శ తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్లో మృతి చెందారు. కాగా, వారి స్వగ్రామం వెలిశాలలో జరుగుతున్న సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో గాజర్ల అభిమానులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నేతలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో , పాల్గొన్నారు.



## సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం :ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్ జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** రామగుండం-1 ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్ గారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.సింగరేణి సంస్థలో అమలవుతోన్న రూ.1.2 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం కింద వారి భార్య శ్రీమతి లతకు రూ.1.2 కోట్ల బీమా చెక్కు ను మహాత్మా జ్యోతిరావ్ పూలే ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అందజేశారు.త్వరలో కారుణ్య నియామకం కూడా అందిస్తామని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.ఈ పథకం దేశంలోని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు ఆదర్శప్రాయం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం... ఉత్తరాంధ్రకు వర్ష సూచన

**ఉత్తర బంగాళాఖాతంలో రేపు అల్పపీడనం ఏర్పాటు**
**ఉత్తరాంధ్ర జిల్లాలపై ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం**
**శ్రీకాకుళం, విశాఖ సహా 5 జిల్లాల్లో మోస్తరు వర్షాలు**
**మిగతా జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు**
**హెచ్చరికలు జారీ చేసిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరోసారి వర్షాలు పలకరించనున్నాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ అందించిన సమాచారం ప్రకారం, ఉత్తర బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఆదివారం నాటికి ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్పై కూడా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం కారణంగా ప్రధానంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో రేపు కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. అదే సమయంలో, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



## ప్రధాన ఉపాధ్యాయులు,విద్య అధికారులు ప్రార్థన సమయానికి హాజరు కావాలి :జిల్లా అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అధ్యక్షతన శనివారం ఐడిఓసి కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ హాజరై బడిబాట కార్యక్రమంలో నమోదైన విద్యార్థుల సంఖ్య, కావలసిన అదనపు తరగతి గదుల వివరాలు,విద్యార్థులందరికీ అందించినటువంటి ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, వర్క్ పుస్తకాలు యూనిఫామ్స్, ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ పైతరగతులలో చేరినారా, లేదా, ఇతర అంశాలపై రివ్యూ సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై చర్చించారు. ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్ అత్యధికంగా నమోదు చేసిన సూరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా మిగతా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అందరూ ఎక్కువ శాతం ఎఫ్ ఆర్ ఎస్ యాప్ నందు విద్యార్థుల హాజరు నమోదు అగునట్లుగా చూడవలసిందిగా సూచించారు. ప్రతిరోజు విధిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారులు వారి వారి పరిధిలోని పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరై పర్యవేక్షించ వలసిందిగా తెలియజేశారు.

## వరంగల్ ఏ. ఎస్పీగా శుభం ప్రకాష్

**వరంగల్ జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ డివిజన్ ఏ. ఎస్పీగా ఎన్. శుభం ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఐ. పి. ఎస్ బ్యాచ్ కు చెందిన శుభం 2024 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆరు నెలల పాటు ట్రైనీ ఐ. పి. ఎస్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ గా పనిచేస్తున్న నందిరాం నాయక్ డిజిపి కార్యాలయంకు బదిలీ అయ్యారు.



# విద్య వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం







**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి** :విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం టేకుమట్ల మండలంలోని కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలలో 2.30 కోట్ల తో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, ప్రయోగ శాల భవనాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..** భూపాలపల్లి కలెక్టర్ గా విధులలో చేరిన సంవత్సర కాలంలో విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట మండల ప్రత్యేక అధికారులు, జిల్లా కలెక్టర్ సైతం గురుకుల పాఠశాలల్లో తనికీలు చేపడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు అడిగిన మేరకు పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి, చేతిపంపు, డయాస్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. జిల్లా లోని అన్ని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలలో కావలసిన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...** విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకొని విద్యాశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నర కాలంలోనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో గవర్నమెంట్ పాఠశాలలో సీట్ల కోసం రికమెండ్ చేసే రోజులు రాబోతున్నాయని అన్నారు. గురుకులాల నుండి పాఠశాలలకు బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులను తరలించే రోజులు త్వరలో రాబోతున్నాయని. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు మన నియోజకవర్గంలో ఘనపురం మండలం గాంధీ నగర్ గుట్ట వద్ద 30 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ స్కూల్ క్యాంప్లెక్స్ ను నిర్మించబోతున్నామని తెలిపారు. తన ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ఇప్పటి వరకు పాఠశాలలకు 7 కోట్లు వరకు కేటాయించడం జరిగిందని ప్రభుత్వ గురుకుల పాఠశాలలులో విద్యార్థుల కు వేడి నీళ్ల కొరకు గీజర్లు , దుప్పట్లు అందించామని త్వరలో గురుకులాల్లో కావలసిన బెడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

విద్యార్థులు చక్కగా చదువుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులు ఎందులో తక్కువ కాదని నిరూపించాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిసిడిఓ శైలిజ, తహసీల్దార్ విజయ లక్ష్మీ, ఎంపీడీవో అనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్,పులి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్‌ని కలిసిన బహుజన నాయకులు



**జూన్ 28. పల్లె వెలుగు దినపత్రిక** దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్‌గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బహుజన నాయకులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తదనంతరం అతిముఖ్యమైన కొన్ని విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఎస్ పి మేడ్చల్ అస్సెంబ్లీ అధ్యక్షుడు చీర్యాల జంగయ్య, ఎమ్ ఆర్ పీ ఎస్ కీసరమండల అధికారప్రతినిది గంగి ఆంజనేయులు, ఎం ఆర్ పీ ఎస్ కీసరమండల మాజీ అధ్యక్షుడు బక్కని కుమార్ (జే కే) పాల్గొన్నారు

## డేటింగ్ యాప్ మాయలో పడి ఆస్తులు అమ్ముకున్న బెంగాల్ వృద్ధుడు!

ఆన్‌లైన్ పరిచయాలు ఎంతటి ప్రమాదాలకు దారితీస్తాయో చాటిచెప్పే ఘటన కోల్‌కతాలో వెలుగుచూసింది. డేటింగ్ యాప్‌లో పరిచయమైన ఓ మహిళ మాటలు నమ్మి, 63 ఏళ్ల వృద్ధుడు ఆస్తులు అమ్ముకున్నాడు. ఏకంగా రూ. 66.6 లక్షలు పోగొట్టుకున్నాడు. అధిక లాభాల ఆశ చూపి నిండా ముంచిన ఈ ఆన్‌లైన్ మోసంపై బాధితుడు గురువారం బిధానగర్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# వెలిశాలలో కామ్రేడ్ గాజర్ల రవి సంస్మరణ సభ

**-విప్లవ వీరులను కన్న తల్లి వెలిశాల**

**-విప్లవ వీరున్ని కోల్పోయిన బహుజన సమాజం**

**- కామ్రేడ్ గాజర్ల రవి ఆశయ సాధన కోసం పాటుపడదాం..సమ సమాజాన్ని నిర్మించుకుందాం**

**-గాజర్ల రవి సంస్మరణ సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్**

**భూపాలపల్లి జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఈనెల 18న జరిగిన ఎన్కౌంటర్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. కాగా ఆయన సంస్మరణ సభ శనివారం గాజర్ల స్వగ్రామం వెలిశాలలో జరిగింది. ఈ సంస్మరణ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు. గాజర్ల రవి కుటుంబ సభ్యులకు, ఆయన సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కు పరామర్శ తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్ లో మృతి చెందడంతో బహుజన సమాజం ఒక విప్లవ వీరున్ని కోల్పోయిందన్నారు. విప్లవ వీరులను కన్నా తల్లిగా వెలిశాల విరాజిల్లుతుందన్నారు. కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ ఆశయ సాధన కోసం పాటుపడి..సమ సమాజాన్ని నిర్మించుకుందామన్నారు. ఈ సందర్భంగా శనివారం వెలిశాలలో జరిగిన సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, గాజర్ల అభిమానులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నేతలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు, దాడి మల్లయ్య యాదవ్, కాసగాని అశోక్ గౌడ్, ఆముదాలపల్లి మల్లేశం, వల్లాల జగన్, టి శోభారాణి, బి ప్రమోద తదితరులు పాల్గొన్నారు.



# నేను దేనికీ భయపడ : కొండా మురళి



**హైదరాబాద్ జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ అంటే తనకు గౌరవం ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.శనివారం గాంధీభవన్‌లో క్రమ శిక్షణా కమిటీతో కొండా మురళీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 15 పేజీలతో కూడిన నివేదికను కమిటీకి ఇచ్చినట్లు తెలుస్తోంది.అనంతరం మాజీ ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌తో కాంగ్రెస్‌పై తనకు అభిమానం పెరిగిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే తపన తనలో ఉందన్నారు. బహిరంగ విమర్శలు చేయడం మంచిదో చెడునో అంతరాత్మకు తెలుసన్నారు. 'నేను బలహీనుడినా.. బలవంతుడినా అనేది అందరికీ తెలుసు. నన్ను రెచ్చగొట్టొద్దు. నేను రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వచ్చా. కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేస్తారో లేదో ఆయనే తేల్చుకోవాలి.బీసీలను గౌరవించాలని కోరా. నేను దేనికి భయపడను. సీఎం, పీసీసీ అంటే గౌరవం ఉంది. మళ్ళీ అవసరం వచ్చినప్పుడు వరంగల్‌లో మాట్లాడుతా' అని కొండా మురళి పేర్కొన్నారు.కాగా.. గత కొద్ది రోజులుగా తెలంగాణ కాంగ్రెస్‌లో వివిధ జిల్లాల్లో నాయకుల మధ్య అంతర్గత పోరు కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఒక వర్గంగా మిగిలిన ఎమ్మెల్యేలు మరో వర్గంగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్న పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించే క్రమంలో ఆ బాధ్యతను క్రమశిక్షణా కమిటీకి అప్పగించింది కాంగ్రెస్ హైకమాండ్.ఈ నేపథ్యంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గాంధీభవన్‌కు చేరుకుని క్రమశిక్షణ కమిటీతో భేటీ అయ్యారు. కమిటీకి 15 పేజీలతో కూడిన నివేదికను అందజేశారు. గతంలో కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ వివరణ కోరిన నేపథ్యంలో 15 పేజీల లేఖను సమర్పించినట్లు తెలుస్తోంది.కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డిపై కమిటీకి ఫిర్యాదు చేశారు కొండా. ఉమ్మడి వరంగల్‌లో ప్రతీ నియోజకవర్గంలో జరుగుతున్న అంశాలపై నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది.కడియం, రేవూరి, నాయినిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కొండా మురళి కోరుతున్నారు. కాగా.. క్రమశిక్షణా కమిటీ ముందు హాజరయ్యేందుకు వచ్చిన కొండా మురళీకి మద్దతుగా భారీగా అనుచరులు వచ్చారు. అయితే వారిని గాంధీ భవన్ గేటు వద్దే పోలీసులు నిలిపివేశారు..

# కేసరి హాస్పిటల్ నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు










## షోకాజ్ నోటీసులు జారీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా. సి ఉమా గౌరీ

**జూన్ 28 పల్లె వెలుగు దినపత్రిక** కీసర గ్రామంలోని కేసరి హాస్పిటల్ నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు వెలుగు చూశాయి.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి (డీఎంహెచ్‌వో) డా.సి ఉమా గౌరీ శనివారం కేసరి హాస్పిటల్‌ను తనిఖీ చేయగా, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనేక నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయని తెలిపారు. దీనిపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ముగ్గురు డాక్టర్లు మరియు పారామెడికల్ సిబ్బందితో నమోదు అయిన ఈ హాస్పిటల్ పేరుతోనే అదే డాక్టర్లు మరియు సిబ్బంది వివరాలను వాడుతూ నాగారం ప్రాంతంలో రెండు క్లినిక్స్ మరియు కీసరలో మరో పోలీ క్లినిక్ కూడా నడుపుతున్నట్టు గుర్తించబడిందని అన్నారు. ఈ సందర్భంగా డా. సి ఉమా గౌరీ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పిసిపిఎన్‌డిటీ యాక్ట్ లేదా ఎంటీపీ యాక్ట్ ఉల్లంఘిస్తూ నడుపబడుతున్న హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్ మరియు డయగ్నొస్టిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# మహాన్యూస్ ఛానల్ పై దాడి అమానుష చర్య: మంత్రి పొంగులేటి

**మహాన్యూస్ ఛానల్ పై దాడి అమానుష చర్య**

**దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ జూన్ 28 పల్లె వెలుగు ప్రతినిధి:** మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు.మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు.సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు.ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు.

# చంద్రారెడ్డి 30 ఏళ్ల రాజకీయ జీవితం

## పతనమేనా?

**మున్సిపాలిటీలో చంద్రారెడ్డికి పెరుగుతున్న వ్యతిరేకత**

**గతంలో ఇచ్చిన హామీలు విస్మరించడమే కారణమా?**

**పార్టీలు మారడమే ఆయన చేసిన పాపమా?**

**జూన్ 28 పల్లె వెలుగు దినపత్రిక**

నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి 30 ఏళ్ల రాజకీయ జీవితం లో ఓటమి ఎరుగని నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన చంద్రారెడ్డి కి ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందనే వార్తలు బలంగానే వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడని 22 కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని చైర్మన్ పీఠమెక్కిన చంద్రారెడ్డి ప్రజా సమస్యలను నీటి మూటలుగానే మిగిల్చాడని 22 కాలనీల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూటకో పార్టీ మారుస్తూ ప్రజా సమస్యలను తుంగలో తొక్కుతున్నాడని అన్నారు. మరిన్ని కథనాలతో మీ ముందుకు రాబోతున్న పల్లె వెలుగు దినపత్రిక..






# దేవాలయ నిర్మాణానికి విరాళం

## రూ.21,116/- విరాళం అందించిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి



**పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ):** కడ్తాల్ మండలం కాన్గుబావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి చేయూత రూ.21,116/- రూపాయలు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. మారుమూల ప్రాంతాలలో నిర్మించే దేవాలయాలకు ప్రభుత్వం తోడ్పాటునందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సీనియర్ నాయకులు బిక్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, గోప్య నాయక్, శ్రీను నాయక్,బాలునాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# బీటీ రోడ్లు మంజూరు విషయంలో చెదురుపల్లి గ్రామానికి అన్యాయం

## బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్



**పల్లె వెలుగు న్యూస్ ( వెల్దండ ):** వెల్దండ మండలంలో అన్ని గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేశారు. చెదురుపల్లి గ్రామానికి చెందిన బుగ్గ కాలువ తండాకు బిటి రోడ్డును మంజూరు చేయకపోవడం స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపీ కి ఇది ఎంత వరకు కరెక్టు అనిపిస్తుంది. చెదురుపల్లి గ్రామంలో చెదురుపల్లి నుండి బుగ్గ కాలువ తాండకు మూడు కిలోమీటర్లు మట్టి రోడ్డు ఉంటుంది బి.టి రోడ్డు మంజూరు చేయకపోవడం అన్యాయం అని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ అన్నారు. ఈ యొక్క రహదారినుండి ఎర్రవెల్లి గోకారం మరియు చారగొండ ప్రాంతాలకు వెళ్లేవారు ఇదే దారి గుండా వెళ్తారు. ఇవన్నీ గమనించి చెదురుపల్లికి అన్యాయం జరగకుండా బీటీ రోడ్డు బుగ్గ కాలువ తండకు వేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని తప్పకుండా బీటీ రోడ్డు వెంటనే మంజూరు చేయాలని గ్రామ ప్రజల పక్షాన తాండావాసుల పక్షాన కోరుతున్నాను.

## హైదరాబాద్ శ్రీశైలం హైవే పై దుర్ఘటన మహిళా మృతి



**పల్ల వెలుగు న్యూస్:** వెల్దండ మండలంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది యేన్నం హాస్పిటల్ దగ్గర హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది మృతురాలు చారకొండ మండలం చంద్రయణపెల్లి గ్రామానికి చెందిన ఎల్ఐటి పద్మాగా గుర్తించారు ఆమె భర్త లింగమయ్య డాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు గుర్తించారు శుక్రవారం పద్మ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు

## శ్రీ కనకదుర్గ ఆలయ దొంగతనం కేసును 16 గంటల్లో ఛేదించారు. నిందితుడు అరెస్ట్

**తలకొండపల్లి జూన్ 29 (పల్లెవెలుగు దినపత్రిక)** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం లో శుక్రవారం మధ్య రాత్రి శ్రీ కనకదుర్గ ఆలయ దొంగతనం కేసుకు సంబంధించి నిందితుడి గుర్తించి పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక ఎస్సై ఎ. శ్రీకాంత్ వివరాల ప్రకారం చుక్కాపూర్ గ్రామం లో శుక్రవారం మధ్య రాత్రి శ్రీ కనకదుర్గ ఆలయ దొంగతనం జరిగిందని ఆంజనేయ శర్మ పూజారి దరఖాస్తు ఇవ్వగా ఎస్సై ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా సీసీ కెమెరాలు ద్వారా నిందితుని గుర్తించి పోలీసులు తమదైన శైలితో విచారణ చేయగా నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. ఆమనగల్ పట్టణానికి చెందిన ముక్కరి లక్ష్మణుడు నేను గత కొన్ని నెలల నుండి మద్యం కి అలవాటు పడి. మేస్త్రి గా పనిచేసిన డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయడం మొదలు పెట్టాడు. గతంలో కూడా పడమటి తండా, మాడుగుల మండలం పెద్ద మాడుగుల గ్రామంలో, అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎర్రబీక్య తండా టెంపుల్స్ లో దొంగతనం చేశాడు. నిందితుని నుంచి ద్వారా 10600/- వేల రూపాయల నగదు ఒక సెల్ ఫోన్ సాధీనపరుచుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు చేదించడంలో కీలకపాత్ర వహించిన క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువాను అభినందించి ఎస్ఐ ఎ. శ్రీకాంత్ గారు క్యాష్ రివార్డ్ అందించడం జరిగింది.

# కనబడుటలేదు



**పల్లెవెలుగు న్యూస్ :** వెల్దండ మండల పరిధిలోని%వీ.+% కాలనీ తండా గ్రామపంచాయతీలో వెల్దండ మండల్ నాగర్ కర్నూలు జిల్లా మూడవత్ సీతారాం నాయక్ గత 15 రోజుల క్రితం ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లిపోయారు మీకు ఎవరికైనా కనిపిస్తే మాకు పట్టుకొని అప్పగిస్తే వారికి 10.000 రూపాయలు బహుమతి అందజేస్తాము మా ఫోన్ నెంబర్. 7036643652.9121005018.990872046

## డిజిటల్ అరెస్ట్ పేరుతో లేడీ డాక్టర్ కు టోకరా... రూ.3 కోట్లు వసూలు!

సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో అమాయకులను మోసగిస్తున్నారు. తాజాగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సాగుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. చట్టం, పోలీసులంటే ఉండే భయాన్ని ఆసరాగా చేసుకుని, ప్రముఖ కేసుల్లో ప్రమేయం ఉందంటూ బెదిరించి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఈ తరహా మోసానికి గురైన ముంబైకి చెందిన 70 ఏళ్ల వైద్యురాలు ఏకంగా రూ.3 కోట్లు పోగొట్టుకున్నారు. నేరగాళ్లు ఆమెను 8 రోజుల పాటు డిజిటల్ మాధ్యమంలో నిర్బంధించి ఈ దారుణానికి పాల్పడ్డారు. అసలేం జరిగిందంటే...! ముంబైలో నివసిస్తున్న 70 ఏళ్ల వైద్యురాలికి మే 28న అమిత్ కుమార్ అనే వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాను టెలికాం డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి, "మీ ఆధార్ కార్డు ఉపయోగించి గుర్తుతెలియని వ్యక్తులు కొత్త సిమ్ కార్డు తీసుకున్నారు.

## తెలంగాణ జల దోపిడీ కి కారణం బీఆర్ఎస్ కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి:(పల్లె వెలుగు దినపత్రిక):** కేసీఆర్ మిడిమిడి జ్ఞానంతో కట్టిన ప్రాజెక్టు లపై ఆయన క్యాబినెట్ లో పని చేసిన మంత్రులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు..బి ప్రజాధనాన్ని దోచుకోవడానికి మీరు ప్రాజెక్టు లు కట్టారు..బి ప్రజలకోసం ప్రాజెక్టు లు కడితే నాగార్జున సాగర్,శ్రీశైలం, శ్రీరామ్ సాగర్ లెక్క ఉంటది..బి కేసీఆర్ ను చూసి రేవంత్ రెడ్డి గారు నేర్చుకోవాలని హరీష్ రావు అంటున్నారు.. కేసీఆర్ కట్టిన కూలిపోయే ప్రాజెక్టుల గురించి రేవంత్ రెడ్డి గారు నేర్చుకోవాలా..?.. ప్రాజెక్ట్ లు ఎట్లా కట్టాలో కాంగ్రెస్ కు నేర్పే స్థాయి కేసీఆర్,హరీష్ కు లేదు.. కేసీఆర్ జల దోపిడీ చేసిండు.. రాష్ట్రం దివాళా తీయడానికి కేసీఆర్ కారణం.. తెలంగాణను నట్టింట ముంచిన నయవంచకుడిగా కేసీఆర్ ను చూడాలి.. ఉద్యమ కారులమని చెప్పి ఉద్యమ కారులను,ప్రజలను నిలువునా, దోపిడీ చేసిన దొంగలుగా మీరు ఈరోజు ఇంట్లో కూర్చున్నారు... మీరు ఎట్లా మోసం చేశారో చెప్పే దమ్ము, ధైర్యం మాకుంది.. మా ముందు మాట్లాడే దమ్ము, ధైర్యం కేసీఆర్ కు,హరీష్ రావుకు,కేటిఆర్ కు ఉందా..? తెలంగాణ ను ఆర్థిక, సామాజిక, పరిస్థితులలో భాగస్వామ్యాన్ని పెంచే భాద్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటది.. ఇంకా ఎక్కువ మాట్లాడి మీ సిగ్గు తీసుకోవద్దు..

## పెంట్లవెల్లి మండల కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న ఎల్లేని సుధాకర్ రావు గారు..



**నాగర్ కర్నూల్ జిల్లా (పల్లెవెలుగు దినపత్రిక):** ఈరోజు పెంట్లవెల్లి మండలంలో ఏర్పాటు చేసిన బిజెపి మండల కార్యాశాల కార్యక్రమంలో పాల్గొన్నారు బిజెపి నాగర్ కర్నూల్ మాజీ జిల్లా అధ్యక్షులు కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ శ్రీ ఎల్లేని సుధాకర్ రావు గారు...బి మొదటగా మండల కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగింది... కొత్త మండల కార్యవర్గానికి ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఎల్లేని సుధాకర్ రావు గారు..బి అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన పట్ల ప్రపంచ దేశాలు హర్షం వ్యక్తం చేస్తున్న వేళ బిజెపి కార్యకర్తలమైన మనం అందరం ప్రజల్లోకి విసృతం గా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ప్రపంచంలోనే అగ్రరాజ్యాలతో మన దేశం పోటీ పడుతుందని, నరేంద్ర మోడీ గారు పేద ప్రజల కోసం అమలు చేస్తున్నటువంటి ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు... రాబోయే స్థానిక ఎన్నికలలో పెంట్లవెల్లి మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## వేల్జాల్ గ్రామంలో భారతరత్న కీర్తిశేషులు మాజి ప్రధాని శ్రీ పివి నరసింహారావు గారి జయంతి వేడుకలు



**(పల్లె వెలుగు దినపత్రిక) :** రంగా రెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం లోని వేల్జాల్ గ్రామం లో భారతరత్న కీర్తిశేషులు మాజీ ప్రధాని గౌరవ శ్రీ పివి నరసింహారావు గారి జయంతి వేడుకలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామంలోని బస్టాండ్ లో చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ. అనుభవం అక్షరాలలో అధికారంలో ఆలోచన దారిలో శాంతమైన చైతన్యంతో దేశాన్ని నడిపిన ధీరుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు గారు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి కృష్ణయ్య గౌడ్, నాయకులు సి లింగం యాదవ్, ఏ.కిరణ్ గౌడ్, ఎల్ మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, పి విష్ణు, సయ్యద్ గౌస్,ఏం గోవర్ధన్, ఎం.డి నయ్యం, సి రవి, ఎస్ లక్ష్మీనారాయణ, ఏ గోపాల్ రెడ్డి, కే రామిరెడ్డి , ఎం అంజిరెడ్డి, ఎం.రామచంద్రి, జాజాల నరేష్, ఏం ప్రభాకర్, మహమూద్ , వి. అంజి, కే జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## న్యాంతబాద్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో మారుతి గారు



**పల్లెవెలుగు / జహీరాబాద్:** ఈరోజు మండల విద్యాధికారి గారు న్యామతాబాద్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా %వీణవీ% మరియు %ఖీూచీ% పై వివరాలు తెలుసుకొని, సూచనలు ఇచ్చారు. విద్యార్థుల హాజరు పెరగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చక్కగా చదవడం వంటి విషయాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అంశాలపై ఉపాధ్యాయులకు సలహాలు మరియు సూచనలు అందించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం:



**కల్వకుర్తి జూన్ 28 (పల్లె వెలుగు):** ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామం మాదే చంద్రమ్మ గారు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.

ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %డ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాకాల భీమయ్య,బలగం కేశవులు,కంఠం రవీ,కంఠం కృష్ణయ్య,బలగం కురుమయ్య,మాదే శ్రీకాంత్,మాదే టీచర్ బాలయ్య,మాదే వెంకటయ్య,మాదే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది

**వెల్దండ జూన్29(పల్లె వెలుగు):** నేడుఅనగా . తేదీ. 29/06/2025 సమయం ఉదయం 11:00%ఖఎ% నుండి 2:00 పీఎం వరకు 11/%ఎజ%.వెల్దండ టౌన్ ఫీడర్ లో మెంటేనేన్స్ మరియు చెట్ల నరికివేత కలదు కావున అ ఫీడర్ లలో ఉన్నా వినియోగదారుల కి విద్యుత్ సరఫరా నిలిపియడం జరుగుతుంది కావున రైతులు వ్యాపారస్తులు సహకరించవలసిందిగా వెల్దండ విద్యుత్ శాఖ సెక్షన్ %ూజు(×/జ%) జానకిరాంనాయక్ తెలియపరిచారు

# రేషన్ షాపు డీలర్ సస్పెండ్



**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ):** ఆమనగల్లు మండలంలోని రేషన్ షాప్ నెంబర్ 1592001 డీలర్ జి.భార్గవి ని రాజస్వ మండల అధికారి ఉత్తర్వుల ప్రకారం రేషన్ షాపు డీలర్ ని సస్పెండ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ లోని షాప్ నెంబర్ 1592001 డీలరు అందుబాటులో లేనందున ఇట్టి రేషన్ షాప్ వద్ద ఉత్తర్వుల కాపీ ను అంటించి షాపుకు సీల్ వేయడం జరిగింది.

# ప్రోటోకాల్ విషయంలో కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొత్త ఆనవాయితీ తీసుకొస్తే చూస్తూ ఊరుకోం



**పల్లె వెలుగు న్యూస్(ఆమనగల్లు):** ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఎనిమిది కమర్షియల్ దుకాణ సముదాయాలను అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రోటోకాల్ కు విరుద్ధంగా ప్రోటోకాల్ లేని వ్యక్తులతో ప్రారంభోత్సవాలు చేయడం సమంజసం కాదని, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాకు ఆహ్వానించకుండా అవమానపరచడం పై బిఆర్ఎస్ నాయకులు కడ్తాల జివిజి అధ్యక్షులు సిద్ధి గారి సురేష్, కంబాలపల్లి శ్రీకాంత్ లు మండిపడ్డారు. శనివారం వారు కడ్తాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ప్రోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే మునుముందు కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చెప్పినట్టు అధికారులు నడుచుకోవడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని అన్నారు. ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాను కార్యక్రమానికి ఆహ్వానించకుండా ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకంలో పేరు లేకుండా చేయడం చూస్తుంటే కావాలనే ఇదంతా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన కుట్రగా భావించాల్సి వస్తుందని ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు కల్వకుర్తి ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగితే ప్రతిపక్ష పార్టీలకు చెందిన రైతులతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండా అవమానపరచడం ఎమ్మెల్యే విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమం ఏది జరిగిన ప్రోటోకాల్ లో లేని వ్యక్తులు ప్రారంభోత్సవాలు చేయడం సభ వేదికపై కూర్చోవడం జరుగుతుందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ప్రోటోకాల్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగళ్ల మహేష్, ఒగ్గు మహేష్, నింగరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు డాక్టర్ విశారదన్ మహరాజ్ రాక



**పల్లె వెలుగు న్యూస్ (మాడుగుల) :** మాడుగుల మండలం అందుగుల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని దానికి ముఖ్య అతిథిగా %దీజ, ూజ, ూ% ల రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ వస్తున్నారని ఓ ప్రకటనలో ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంకేశ్వరం రమేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి భారీగా వెళ్లాలని కోరారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరగబోయే విగ్రహవిష్కరణను విజయవంతం చేయాలని కోరారు.

# రంగారెడ్డిజిల్లాలో మెగా ప్లాంటేషన్



**(పల్లె వెలుగు దినపత్రిక) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఆయిల్ పామ్ తోటల సగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లాలో 2025-26 సంవత్సరముకుగాను 5000 ఎకరాలు ఆయిల్ పామ్ తోటల సాగును లక్ష్యంగా నిర్ణయించిడమైనది. రంగారెడ్డి జిల్లాకు వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కేటాయించడం జరిగింది. గత రెండు సంవత్సరముల నుండి జిల్లాలో 2141 ఎకరాలల్లో 635 రైతు పొలాలలో ఆయిల్ పామ్ సాగులోనికి తీసుకొని రావడం జరిగినది. 2025-26 సం.కి గాను జిల్లాలో 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ప్రణాళిక చేయటం జరిగింది. కొత్తగా ఆయిల్ పామ్ సాగు కొరకు ఇప్పటివరకు 1951 ఎకరాలకు గాను 555 మంది రైతులు నమోదు చేసుకోవడం జరిగింది. అందులో 1259గాను 328 మంది రైతులకు పరిపాలనా అనుమతిని మంజూరు చేయడమైనది. రంగారెడ్డి జిల్లాలో మెగా ప్లాంటేషన్ 28 జూన్ 2025-26 ? ఈ నెల 28 తేదీ నాడు మెగా ప్లాంటేషన్ ద్వారా ఒకేరోజు 557 ఎకరాలలో 19 మండలాల్లో 85 గ్రామాలలో154 మంది రైతుల పొలంలో 31797 మొక్కలు నాటడం జరుగుతుంది. ఇందుకుగాను మొక్కలు మరియు డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. 6 వ్యవసాయ క్షేత్రాలలో ప్రముఖులతో మొక్కలు నాటించడానికి ఏర్పాట్లు చేయడమైనది, ఈ కార్యక్రమ్ లో బాగాంగా తలకొండపల్లి మండలంలో మెగా ప్లాంటేషన్‌లో 74.25 ఎకరాలు 18 రైతు లా తో నాటడం జరిగిండి, ఎమ్మెల్యే కల్వకుర్తి కాసిరెడ్డి నారాయణ రెడ్డి గారు, %ూవీజ% చైర్మన్ గీత గారు, మండల ప్రత్యేక అధికారి %ూణూ% నాగరత్నం మేడమ్,%వీ=ూ స్త్రుతీబ,వీూణూ స్త్రుతీబ%,ఉద్యానవన అధికారి హిమబిందు మేడమ్, %ూూ% గారు,రైతులు మరియు కంపెనీ ఏరియా మేనేజర్ ప్రమోద్ గారు, హాజరయ్య ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి గారు,చీపునూ%శీ%తల గ్రామం తలకొండపల్లి మండలం లో, నర్సింహారెడ్డి పొలంలో 10 ఎకరాల ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచ్లు ,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ,లో హాజరయ్యారు.



# ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటు




టెల్ నెంబర్ లేకుండా పత్రిక లో ఊహాజనిత వార్తలు రాస్తే చర్యలు తీసుకోండి... పీఆర్జిఐ కఠిన ఆదేశాలు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కు ఆదేశాలు .. త్వరలో జిల్లా డిపిఆర్ఓ లకు ఉత్తర్వులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పై అ సత్య వార్తలు ప్రచురిస్తూ, దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని %=చీ×% లేని పత్రిక లు సత్య దూరం లేని వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాధికంగా పి డి ఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్,%ూ=+×%. న్యూ ఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి %=చీ×% లేని పత్రికలపై వేటు కు రంగం సిద్ధం చేసింది కఠిన ఆదేశాలు జరీ చేస్తూ ఇక ముందు %=చీ×% లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని, అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది దీని గమనించి రాష్ట్ర జిల్లా పౌరసంబంధాల అధికారులు పరిగణించాలని ఆర్ ఎన్ ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జరీ చేశారు.

## మహా న్యూస్ యజమన్యానికి సిబ్బందికి జర్నలిస్టులకి సంఘీభావం తెలుపుతున్న జాతీయ బీసీ కమిషన్ సభ్యులు మాజీ తల్లోజు ఆచారి గారు



**పల్లె వెలుగు దినపత్రిక: (కల్వకుర్తి)** మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు, ప్రజల సమస్యలను ప్రపంచానికి చెప్పే మీడియాపై దాడి ముమ్మాటికీ అప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిందే. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్న బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు.

## జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూప్ లలో విద్యార్థులు సభ్యత్వం తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యాలు కావాలి.





### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**బీమవరంచీఫ్ బ్యూరో జూన్ 28 పల్లె వెలుగు** శనివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పశ్చిమగోదావరి జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూపు నిర్వహించే సేవ కార్యక్రమాలు మరియు సభ్యత్వ నమోదు పై జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్, డెంటల్ మరియు అన్ని విద్యాసంస్థలలో జూనియర్, యూత్ రెడ్ క్రాస్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులు అందరినీ సభ్యులుగా చేర్చి వారందరినీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలన్నారు. తద్వారా వారిలో సామాజిక స్పృహ కలిగి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. సత్వరమే సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సన్నద్ధత చేయాలన్నారు. జూనియర్,యూత్ రెడ్ క్రాస్ చేపట్టే సహాయ కార్యక్రమాల ద్వారా పశ్చిమగోదావరి జిల్లా, రాష్ట్రంలో ప్రథమంగా ఉండే విధంగా సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివరామ బద్రిరాజు మాట్లాడుతూ రెడ్ క్రాస్ చేపట్టే కార్యక్రమాలను మండల విద్యాశాఖ అధికారులకు వివరించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఫస్ట్ ఎయిడ్, సి పి ఆర్, ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపట్టే సహాయ కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివరామ భద్రిరాజు, జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్, హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు..

## సేవాలాల్ సేన సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులకు డాన్ బాస్కో హాల్ లో సభ ఘనంగా నిర్వహించారు



**పల్లె వెలుగు న్యూస్:** ఈరోజు డాన్ బాస్కో హాల్, ప్రగతి నగర్, రామంతపూర్, హైదరాబాదులో సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులకు సభ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యరాజ్యసమితి డైరెక్టర్ జోగురాం గారు, పద్మభూషణ్ గ్రహీత సోమ్లాల్ నాయక్ గారు, హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రాందాస్ నాయక్ గారు, సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు %ు% జాతీయ వ్యవస్థాపకులు ప్రేమ్చంద్ నాయక్ గారు, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ గారు,సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్ గారు, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్ గారు, సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు %ు% అమంగల్ మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని సభను విజయవంతం చేశారు.అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్ గారు మాట్లాడుతూ... ప్రభుత్వం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి ఎస్టి గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీగా గుర్తించాలి తండాలలో పల్లె వైద్యశాలలు నిర్వహించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు రామకృష్ణ నాయక్, రవి రాథోడ్, హరిలాల్ నాయక్, తేజు, రాజేష్, నాయకులు, యువకులు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు రైతు భరోసా ఇవ్వాలి.

### బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 28:** ప్రజా పాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు 15 వేలు , భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తాం అని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారు అని తెలిపారు. అదే విధంగా గత పంటకు గానూ రైతులకు బోనస్ ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు,భూమి లేని రైతులకు రైతు బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.

## కోదండరాం, ప్రియాంక గాంధీలకు కూడా ఉద్యోగాలు వచ్చాయి: హరీశ్ రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కానీ కోదండరాం, ఆకునూరి మురళి, ప్రియాంక గాంధీలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తోందని, హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌కు బదులుగా 'దగా క్యాలెండర్'ను అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువత తలపెట్టిన 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "ఎన్నికల ముందు ఎన్నో ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎంతో నమ్మింది. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దంటూ యువతే ధర్నాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణం" అని ఆయన మండిపడ్డారు. తమ బీఆర్ఎస్ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేంత వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం వెంటపడి ఆ హామీని నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం" అని ఆయన తేల్చిచెప్పారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ జాప్యాన్ని కూడా హరీశ్ రావు తప్పుబట్టారు.

## టమోటా ధరలపై రైతుల ఆశలు

### టమోటా ధరలపై రైతుల ఆశలు

### పలమనేరు మార్కెట్‌కు వచ్చిన టమోటాలు



టమోటా ధరలపై ర్కైతులు ఆశలు పెంచుకుంటున్నారు. గత 8 నెలలుగా టమోటా ధరలు గణనీయంగా పడిపోయాయి. సాధారణంగా ఏప్రిల్, మే మాసాల్లో తప్పక టమోటా ధరలు పెరుగుతుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలింది. అయితే జూన్ 15 వరకు టమోటా కిలో రూ.10 వరకు పలుకుతుండేది. అయితే ఆ ధరలు పెరుగుతూ వచ్చాయి. గత ఆరు రోజులుగా టమోటా ధరలు కొంత నిలకడగానే పలుకుతున్నాయి. ఈనెల 23న పలమనేరు మార్కెట్‌లో కిలో కనీస ధర రూ.13.70, గరిష్ట ధర రూ.24.70, 24న టమోటా కిలో కనిష్ట ధర రూ.21.60 , గరిష్ట ధర రూ. 24.70, 25న టమోటా కిలో కనిష్ట ధర రూ.17, గరిష్ఠ ధర రూ.23, 26న టమోటా కిలో కనిష్ట ధర రూ.16, గరిష్ఠ ధర రూ.20, 27న టమోటా కిలో కనిష్ట ధర రూ.17.80, గరిష్ట ధర రూ.21, శనివారం టమోటా కిలో కనిష్ట ధర రూ.17.70, గరిష్ట ధర కిలో రూ.21.50 పలికాయి. 15 కిలోల టమోటా బాక్సు ధర రూ.300లకు చేరుకుంది. అయితే మళ్లీ ఇప్పుడు వర్షాలు కురిస్తే తోటల్లోనే టమోటాలు మాగిపోయి మార్కెట్ కు పెద్ద ఎత్తున తీసుకొస్తే మాత్రం మళ్లీ బాక్సు టమోటాల ధరలు రూ.150 లకు పడిపోయే ప్రమాదం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. వారం క్రితం వరకు పలమనేరు మార్కెట్‌యార్డుకు 400 మెట్రిక్ టన్నులకు పైగా రోజూ టమోటాలు వస్తుండగా.. గత మూడు రోజులుగా తక్కువగా వస్తున్నాయి. శనివారం పలమనేరు మార్కెట్‌కు 380 టన్నుల టమోటాలను రైతులు విక్రయించేందుకు తీసుకొచ్చారు.

### కర్ణాటక పులుల మృతి కేసు.. వీడిన మిస్టరీ.. పగే కారణం!

కర్ణాటకలో ఇటీవల తీవ్ర కలకలం రేపిన ఐదు పులుల మృతి కేసు మిస్టరీ వీడింది. తన పెంపుడు ఆవును పులి చంపిందన్న ప్రతీకారంతోనే ఓ వ్యక్తి ఈ దారుణానికి పాల్పడినట్లు అటవీశాఖ అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో ఇద్దరిని అధికారులు అరెస్ట్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. తమిళనాడు, కేరళ సరిహద్దుల్లోని కర్ణాటక చామరాజనగర జిల్లా, మలెమహదేశ్వర వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో కొద్ది రోజుల క్రితం ఒక తల్లి పులి, నాలుగు కూనలు మరణించాయి. ఈ ఘటనపై విచారణ చేపట్టిన అధికారులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. స్థానికంగా నివసించే మాదురాజు అనే వ్యక్తి, తాను ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న 'కించి' అనే ఆవును ఇటీవల ఓ పులి వేటాడి చంపడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.

## మహా టీవీ కార్యాలయంపై దాడికి ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే ఖండన

**పల్లె వెలుగు...** హైదరాబాదులోని మహా టీవీ న్యూస్ ప్రధాన కార్యాలయం పై ఈ రోజు జరిగిన దాడిని ఏపీయూడబ్ల్యూజే తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా ఉన్న మీడియా పట్ల ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని ఏపీయూడబ్ల్యూజే అభిప్రాయపడింది. న్యూస్ ప్రసారాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని ఖండించటం గాని చట్టపరంగా ముందుకు వెళ్ళటం గాని చేయాలే తప్ప మీడియా కార్యాలయాలపై దాడులకు దిగటం ప్రజాస్వామ్యంలో సరైంది కాదని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అభిప్రాయపడింది. ఈ దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రకటన పై ఐజేయూ కార్యదర్శి డి. సోమసుందర్ , ఏపీయూడబ్లూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఉపాధ్యక్షులు చావా రవి, కోశాధికారి వెంకటేశ్వర్లు, విజయవాడ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాపర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రూబిన్ తదితరులు ప్రకటన విడుదల చేశారు.

## మాదంవారి వివాహానికే హాజరైన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 28 పల్లె వెలుగు...**ఆళ్లగడ్డ పట్టణంలోని సిఎస్ఐ చర్చ్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదం మరియమ్మ వైఎస్ఆర్సీపీ నాయకులు మాదం చెన్నయ్య కుమారుని వివాహానికి హాజరైన ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి,నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అంతకు ముందు అక్కడకి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే గంగులకు వైకాపా నాయకులు గంగుల అభిమానులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరసింహులు, భాస్కర్ రెడ్డి, సింగం నాని, భరత్ రెడ్డి,మాదం కిషోర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.




# జగన్‌కు రాష్ట్రంలో తిరిగే హక్కు లేదు

## జగన్ అండ్ కో రాజకీయాలను చూసిప్రజలు అసహ్యించుకుంటున్నారు

## ఏడాది పాలనలో పది లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం: మంత్రి పార్థసారథి

ఐదేళ్ల పాలనలో విధ్వంసం సృష్టించిన జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో తిరిగే హక్కు లేదని గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం ఇక్కడి టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రీ కాల్ బాబు పేరుతో వైసీపీ కార్యక్రమం నిర్వహిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో హామీల అమలు, తమ ఏడాది పాలనపై చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. జగన్, వైసీపీ నాయకుల రాజకీయాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు ప్రజలను జగన్ మభ్యపెట్టారని, హైదరాబాద్ లాంటి రాజధాని ఉంటే దాని ఫలాలు రాష్ట్రమంతా అందించే అవకాశం ఉంటుందన్న కనీస జ్ఞానం ఆయనకు లేకుండా పోయిందన్నారు. బాధ్యత కలిగిన వ్యక్తిగా గడచిన ఐదేళ్లు పాలించి ఉంటే రాష్ట్రానికి పది లక్షల కోట్ల రూపాయల అప్పు మిగిలేది కాదని, నీరో చక్రవర్తి మాదిరిగా పాలించి నాశనం చేశాడని విమర్శించారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు కేంద్రం రూ.25 వేల కోట్లు కేటాయించిందని, కానీ, రెండు వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి రాలేదని, తాము ఏడాది పాలనలో పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూలు చేసుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రమాలు, అరాచకాలు, అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్మోహన్‌రెడ్డి.. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎన్ని హామీలను అమలు చేశారో చెప్పాలన్నారు. మద్యపాన నిషేధం అని చెప్పి ఊరూరా మద్యాన్ని ఏరులు పారించారని, మరో 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారని విమర్శించారు. జగన్ రాజకీయాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, అటువంటి వ్యక్తికి రాజకీయాల్లో ఉండడానికి అర్హతలేదన్నారు.



# నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు: వివాదాస్పద వ్యాఖ్యలపై కొండా మురళి

**కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ విచారణకు హాజరైన కొండా మురళి**

**తన వ్యాఖ్యలపై ఛైర్మన్ మల్లు రవికి వివరణ అందజేత**

**కమిటీకి ఆరు పేజీల రాతపూర్వక సమాధానం సమర్పణ**

**కార్యకర్తలను పట్టించుకోవాలనే ఉద్దేశంతోనే మాట్లాడానని స్పష్టీకరణ**

**రేవంత్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నదే తన కోరిక అని వెల్లడి**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండా మురళి తన వివాదాస్పద వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల కొందరు పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు జారీ చేసింది. దీంతో కొండా మురళి శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో తన మద్దతుదారులు, కార్యకర్తలతో తరలివచ్చారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు హాజరై తన వాదనను వినిపించారు. తన వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశాలను వివరిస్తూ ఆరు పేజీల రాతపూర్వక లేఖను కమిటీకి సమర్పించారు.

**నా మాటలను సీరియస్‌గా తీసుకోవద్దు: కొండా మురళి** విచారణ అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడుతూ, "నా వ్యాఖ్యలపై మల్లు రవి గారికి పూర్తిగా వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కొందరు నేతలపై నేను చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో ప్రజలందరికీ తెలుసు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పట్టించుకోవాలనే ఉద్దేశంతోనే అలా మాట్లాడాను" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే తన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. "గత 40 ఏళ్లుగా బీసీల సంక్షేమం కోసం పోరాడుతున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలనే తపన మా అందరిలో ఉంది" అని కొండా మురళి పేర్కొన్నారు. ఈ విషయంపై క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. "మేము పంపిన నోటీసుకు స్పందించి కొండా మురళి విచారణకు వచ్చారు. ఆయన తన వాదనను మాకు వినిపించారు. రాతపూర్వకంగా కూడా సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు" అని మల్లు రవి తెలిపారు. కొండా మురళి ఇచ్చిన వివరణను పరిశీలించిన తర్వాత పార్టీ అధిష్ఠానం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# మంత్రి అడ్లూరికి తప్పిన పెను ప్రమాదం

**మంత్రి కారును ఢీకొన్న మరో వాహనం**



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు శనివారం జగిత్యాల జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి ప్రయాణిస్తున్న కారును మెట్‌పల్లి మండలం మారుతీనగర్ గ్రామ శివారులో స్క్రాప్ కారును తరలిస్తున్న టోయింగ్ వాహనం ఢీకొట్టడంతో కారు టైర్ ఊడిపోయింది. వెంటనే మంత్రి అడ్లూరి కారు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి వాహనాన్ని అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. మంత్రి మెట్‌పల్లిలో తన పర్యటనను ముగించుకొని ధర్మపురికి ల్యాండ్ క్రూజర్ వాహనంలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కమ్మరిపల్లికి చెందిన వ్యక్తి కోరుట్లలో కొనుగోలు చేసిన స్క్రాప్ వాహనాన్ని టోయింగ్ వాహనం సహాయంతో మెట్‌పల్లికి తరలిస్తుండగా మారుతీనగర్ గ్రామ శివారులో మంత్రి కారును ఎదురుగా ఢీకొట్టింది. దీంతో మంత్రి ప్రయాణిస్తున్న కారు ముందు టైరు ఊడిపోయింది. మంత్రి వేరే కారులో ధర్మపురికి బయలుదేరి వెళ్లిపోయారు. సంవత్సరం క్రితం విప్ హోదాలో ఉన్నప్పుడు జరిగిన కారు ప్రమాదంలోనూ స్వల్ప గాయాలతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బయటపడ్డారు.

# దాహంతో ఉన్న ఒక వ్యక్తి

**ఒకబావి దగ్గరకు వెళ్ళాడు.**

**-అక్కడ ఓయువతి బావిలో నుంచి నీళ్లు తోడుతోంది**

మంత్రాలయం జూన్ 28 (నందిదినపత్రిక ప్రతినిధి) దాహంతో ఉన్న ఒక వ్యక్తి యువతి కొంచెం చెప్తావా? స్త్రీల లక్షణం గురించి నువ్వు నాకు ఏదైనా చెప్పగలవా? అక్కడ బావిలోనుంచి నీళ్ళు తోడుతోంది. ఇలా అనగానే, ఆయువతి అటుపై బిగ్గరగా అరవడం ప్రారంభించింది, గొంతెత్తి కేకలు వేయసాగింది. రక్షించండి. రక్షించండి అన్న ఆమె గొంతు అరుపులు విని, గ్రామస్తులు బావి వైపు పరిగెత్తడం ప్రారంభించారు. ఆవ్యక్తి ఆశ్చర్యపడి అడిగాడు. నువ్వు ఇలా ఎందుకు చేస్తున్నావు? అప్పుడు ఆయువతి చెప్పింది. గ్రామస్తులు వచ్చి నిన్ను కొట్టి నీమూర?త్వాన్ని పోగొట్టాలని అనుకుంటు ఉన్నారు. దీనికి ఆమనిషి అన్నాడు క్షమించు, నిన్ను మంచి గౌరవనీయు రాలిగా భావించాను. అప్పుడు ఆమె వెంటనే తనదగ్గర ఉన్న నీళ్లన్నీ ఆమె శరీరంపై పోసుకుని ఆమె శరీరం పూర్తిగా తడిపింది. అంతలోనే గ్రామస్తులు అక్కడికి వచ్చారు. వారు ఆమెను అడిగారు. ఏమయ్యింది? అప్పుడు యువతి సమాధానంగా చెప్పింది. నేను బావిలో పడిపోయాను మరియు ఈమంచి వ్యక్తి తనను రక్షించాడు అనిచెప్పింది. అయితే ఆస్త్రీ, ఈవ్యక్తి ఇక్కడ లేకుంటే, నేను ఈరోజే మృతి చెందుతానేమో. దీంతో గ్రామస్తులు ఆమనిషిని ఎంతో పొగిడారు. వారు అతన్ని చాలా గౌరవించారు, అతన్ని భుజాలపైకి ఎత్తు కున్నారు మరియు అతనికి బహుమతులు కూడా ఇచ్చారు. గ్రామస్తులు వెళ్ళినప్పుడు, ఆ యువతి అతనితో అంది. ఇప్పుడు నీకు స్త్రీల స్త్రీ స్వభావం అర్థమైందా? మహిళల స్వభావం అంటే ఏమిటో? ఒక మహిళను బాధ పెడితే, నీజీవితం నుంచే ఆనందాన్ని, శాంతిని తీసేసుకుంటుంది. ఆమెను సంతోషంగా ఉంచితే, మరణం నుంచి కూడా నిన్ను రక్షిస్తుంది.

# నేడు రాష్ట్రానికి అమిత్ షా రాక



కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారం నిజామాబాద్ జిల్లాకు రానున్నారు. అమిత్ షా గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా 1.45 గంటలకు నిజామాబాద్ కలెక్టరేట్‌కు వస్తారు. ఆ తర్వాత నగరంలోని ఆర్యనగర్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వినాయక్‌నగర్‌లో కొద్ది సేపు పార్టీ నేతలతో మాట్లాడతారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 3.05 గంటలకు బయలుదేరి కంఠేశ్వర్ బైపాసకు చేరుకొని డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత నగరంలోని పాలీటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుంచి సాయంత్రం 4.50 గంటలకు బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకుంటారు. హెలికాప్టర్ ద్వారా 5 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేటకు బయలుదేరి వెళతారు. అమిత్‌షా జిల్లాకు వస్తుండటంతో అధికారులు, పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సభకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల, రఘునందన్, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.

**దశాబ్దాల కల నెరవేరుతున్న వేళ..** పసుపు బోర్డు కోసం మూడు దశాబ్దాలుగా జిల్లా రైతులు పోరాటాలు చేశారు. హైదరాబాద్, ఢిల్లీలోనూ ఆందోళనలు నిర్వహించారు. ఎన్నికల్లో సైతం పోటీకి దిగారు. 2019 ఎన్నికల్లో పసుపు బోర్డు తెస్తానన్న హామీతో ఎంపీ అర్వింద్ పోటీ చేశారు. ఎన్నికల్లో గెలవగానే పసుపు బోర్డు కోసం ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో గత పార్లమెంటు ఎన్నికలకు ముందే ప్రధాని మోదీ పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రకటన చేశారు. పసుపు బోర్డు కోసం మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ.. ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్‌లో ఏర్పాటు చేశారు. పసుపు బోర్డు వల్ల పంటకు ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందుతుంది. పసుపు ఎగుమతి చేయడంతో పాటు పసుపు పరిశ్రమలు కూడా జిల్లాలో ఏర్పాటు కానున్నాయి. నిర్మల్, నిజామాబాద్, వరంగల్ జిల్లా రైతులకు కూడా దీని వల్ల ఎంతగానో ప్రయోజనం చేకూరనుంది.

# మహా న్యూస్ చానల్ పై దాడిని ఖండించిన పవన్ కల్యాణ్

**హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై దాడి ఘటన**

**స్పందించిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

**మీడియాపై దాడులు చేయడం సరికాదని హితవు**

**వార్తలపై అభ్యంతరాలకు దాడులు పరిష్కారం కాదన్న పవన్**

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి**



హైదరాబాద్ లో మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత గర్హనీయమైన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియా సంస్థలు ప్రసారం చేసే వార్తలు లేదా కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేయడానికి నిర్దిష్టమైన, ప్రజాస్వామ్య బద్ధమైన పద్ధతులు ఉంటాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ మార్గాలను అనుసరించకుండా, నేరుగా కార్యాలయాలపై దాడులకు దిగడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని తెలిపారు. మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను సహించరాదని పేర్కొన్నారు.

ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. దాడికి బాధ్యులైన వారిని గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పవన్ కల్యాణ్ సూచించారు.

# రేవంత్‌ది జాబ్‌లెస్ క్యాలెండర్



అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కారు.. 20 నెలల్లో 12 వేలకు మించి ఉద్యోగాలు ఇవ్వలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఊరించారని.. అది జాబ్ క్యాలెండర్ కాదని.. జాబ్‌లెస్ క్యాలెండర్, దగా క్యాలెండర్ అని మండిపడ్డారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్ సెంట్రల్ లైబ్రరీ నిరుద్యోగులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులు శనివారం హరీశ్‌ను కలిశారు. తాము చేపట్టనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# మహా టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్‌వీ దాడి

**మహా టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్‌వీ దాడి**

**కేటీఆర్‌పై ప్రసారమైన కథనానికి నిరసన**

**ఫర్నిచర్, కార్లపై రాళ్లు, ఓ ఉద్యోగికి గాయాలు**

హైదరాబాద్, ఫిలింనగర్‌లో ఉన్న మహా టీవీ కార్యాలయంపై బీఆర్ఎస్‌వీ కార్యకర్తలు శనివారం దాడి చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై ప్రసారం చేసిన కథనానికి నిరసనగా రాళ్లు, కర్రలతో దాడి చేశారు. సుమారు 20 మంది కార్యకర్తలు కార్యాలయంలోని సామగ్రి, బయట ఉన్న కార్లు ధ్వంసం చేశారు. దాడిలో ఓ ఉద్యోగికి గాయాలయ్యాయి. దాడి సంగతి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం తదితరులు ఆ కార్యాలయాన్ని సందర్శించి దాడిని ఖండించారు. మహాటీవీ ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్‌వీ నేత గెల్లు శ్రీనివాస్‌తోపాటు ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, కేసీఆర్‌పై తప్పుడు వార్తలు ప్రసారం చేశారని పేర్కొంటూ మహా టీవీకి బీఆర్ఎస్ లీగల్ నోటీసులు పంపింది. మహాటీవీ విధానం మార్చుకోకపోతే పరువు నష్టం దావా, క్రిమినల్ డెఫమేషన్ చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్టు కేటీఆర్ పేర్కొన్నారు.



# పోస్టాఫీసుల్లో యూపీఐ చెల్లింపులు.. ఆగస్టు నుంచి కొత్త విధానం అమలు

దేశవ్యాప్తంగా పోస్టాఫీసుల్లో నగదు చెల్లింపుల విధానానికి స్వస్తి పలికి, డిజిటల్ లావాదేవీలకు మార్గం సుగమం అవుతోంది. 2025 ఆగస్టు నాటికి భారతదేశంలోని అన్ని తపాలా కార్యాలయాల్లో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) ఆధారిత చెల్లింపులను ప్రవేశపెట్టేందుకు తపాలా శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ ఆధునిక మార్పుతో వినియోగదారులు పోస్టల్ సేవలకు సులభంగా, సురక్షితంగా క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. పోస్టాఫీసుల్లో ప్రస్తుతం ఉన్న సాంకేతిక వ్యవస్థకు యూపీఐతో అనుసంధానం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు తపాలా శాఖ తమ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) వ్యవస్థను 'ఐటీ 2.0' పేరుతో అప్‌గ్రేడ్ చేస్తోంది. ఈ కొత్త టెక్నాలజీ ద్వారా ప్రతి లావాదేవీకి ప్రత్యేకంగా ఒక 'డైనమిక్ క్యూఆర్ కోడ్' జనరేట్ అవుతుంది. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్లతో ఈ కోడ్‌ను స్కాన్ చేసి, ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లింపులు పూర్తిచేయవచ్చు. ఈ నూతన విధానాన్ని అమలు చేయడానికి ముందు, కర్ణాటకలోని మైసూరు, బాగల్‌కోట్ హెడ్ పోస్టాఫీసులతో పాటు పలు చిన్న కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా మెయిల్ ప్రొడక్టుల బుకింగ్ కోసం క్యూఆర్ కోడ్ చెల్లింపులను విజయవంతంగా పరీక్షించారు. ఈ ఫలితాల ఆధారంగా రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేసు దర్యాప్తు అధికారికి భారీ భద్రత

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిరిండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న అధికారికి కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏవియేషన్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్‌కు 'ఎక్స్' కేటగిరీ భద్రతను కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం, యుగంధర్‌కు ముప్పు పొంచి ఉందని నిఘా సంస్థలు అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో, జూన్ 16 నుంచే ఆయనకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) కమాండోలతో రక్షణ కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ విమాన ప్రమాద దర్యాప్తు అత్యంత కీలక దశలో ఉండగా, దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్న అధికారికి భద్రత పెంచడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానంలోని 242 మందిలో ఒకరు మినహా మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం సమీపంలోని మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అక్కడ 34 మంది మరణించారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 275 అని గుజరాత్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ప్రమాదం జరిగిన మరుసటి రోజే, అంటే జూన్ 13న, ఏఏఐబీ ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. యుగంధర్ నేతృత్వంలోని ఈ బృందంలో ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులతో పాటు అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు కూడా సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌లో విశ్లేషిస్తున్నారు. వాటి నుంచి డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి, ప్రమాద కారణాలపై లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com